విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 16 ఫిబ్రవరి 2025 8 పేజీలు

బడ్జెట్‌లో తిరువూరుకు

ప్రత్యేక నిధులు కేటాయించాలి

- మార్చికి కృష్ణాజలాలు సరఫరా చేయాలి
- ప్రభుత్వంపై ఎమ్మెల్యే ఒత్తిడి తేవాలి
- పేట రామారావు వర్ధంతి సభలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-తిరువూరు: రానున్న బడ్జెట్ సమావేశాల్లో తిరువూరుకు కృష్ణా జలాల సరఫరాకు నిధులు కేటాయించాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్య దర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. పార్టీ సీని యర్ నాయకులు, తిరువూరు నియోజకవర్గ మొదటి శాసనసభ్యులు పేట రామారావు 34వ వర్ధంతి కార్యక్రమం స్థానిక ఆర్టీసీ డిపో సెంటర్లో గల సుంకర వీరభద్రరావు భవన్ నందు శనివారం జరిగింది. ఈ సందర్భంగా పేట రామారావు విగ్రహానికి దోనేపూడి శంకర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీపీఐ పోరాట ఫలితంగా తిరువూరుకు కృష్ణా జలాల సరఫరా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని మార్చి నెల ఆఖరి లోపు తిరువూరు కృష్ణా జిల్లాలో సరఫరా చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో తిరువూరు కృష్ణ జలాల తరలింపుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్ఫూర్తితో -మిగతా 2 లో ...

బాధితులతో మర్యాదగా

వ్యవహరించాలి

పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-నరసరావుపేట : సమస్యలతో పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితుల పట్ల సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్నారు. పల్నాడు జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం ఎస్పీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ -మిగతా 2 లో ...

వివరాలు 3లో...

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి : కేతినేని అగస్టీన్

నా భర్తను కానిస్టేబుల్ కిడ్నాప్ చేశాడు

భార్య ఆరోపణ

వ్యర్థాల నుండి సంపద సృష్టి

సోర్స్ సెగ్రిగేషన్‌పై చీఫ్ సెక్రటరీ విజయానంద్ అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వ్యర్థాల నుండి సంపద తయారీలో అందరూ సహకరించాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్ పిలుపునిచ్చారు. ప్రజలతో స్వయంగా తానే మాట్లాడి ఇంటి వద్దనే, వ్యర్థాలు వేరు చేసే ప్రక్రియపై అవగాహన కల్పించారు. స్థానిక నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆధ్వర్యంలో, 63వ డివిజన్ రాజీవ్‌నగర్, ఆయుర్వేద హాస్పిటల్ వద్ద శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటి వద్దనే వ్యర్థాలు వేరు చేసే ప్రక్రియపై అవగాహన కల్పించేలా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. తడి చెత్త అయిన కూరగాయలు, పండ్ల తొక్కలు, ఎండిపోయిన పళ్ళు, పువ్వులు, మిగిలిపోయిన ఆహార పదార్థములు, తడి పేపర్లు, టిష్యూ పేపర్లు పచ్చ రంగు చెత్త బుట్టలో వేయాలని, పొడి చెత్త అయిన ప్లాస్టిక్ కవర్లు, డబ్బాలు, వాటర్ బాటిల్స్, పాల కవర్లు, న్యూస్ పేపర్లు లాంటివి నీలిరంగు చెత్తబుట్టలో వేయాలని, హానికరమైన చెత్త అయిన మాస్కులు, డైపర్లు, శానిటరీ నాప్కిన్స్, రక్తపు బట్టలు, శానిటరీ టిష్యూ పేపర్, సిరంజులు, సూదులు, పగిలిన గాజు సీసాల్లాంటివి -మిగతా 2 లో ...

క్లిష్టంగా పిడుగురాళ్ల వైస్ చైర్మన్ ఎన్నిక

-నిలబెట్టుకునేందుకు వైసీపీ పాట్లు

-వ్యూహాత్మకంగా టీడీపీ అడుగులు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పిడుగురాళ్ల పురపాలక సంఘం వైస్‌చైర్మన్ ఎన్నికపై అందరి దృష్టిపడింది. అధికార టీడీపీ ప్రతిపక్ష వైసీపీల మధ్య సంఖ్యా బలంలో చాలా వ్యత్యాసం ఉన్నప్పటికీ వైసీపీ కౌన్సిలర్ల మధ్య ఉన్న అంతర్గత విభేదాలను తమకు అనుకూలంగా మలుచుకుని వైస్ చైర్మన్‌తో పాటుగా చైర్మన్‌ను సైకిల్ ఎక్కించేందుకు టీడీపీ వ్యూహాత్మకంగా వేస్తున్న అడుగులు సఫలీకృతం అయ్యేలా ఉన్నాయి. 33 వార్డు సభ్యులతో ఉన్న పురపాలక సంఘంలో ఇప్పటివరకు వైసీపీ ఏకపక్ష నిర్ణయాలతో వ్యవహరిస్తూ వస్తుంది. ఏడాది క్రితం వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి మరణానంతరం వైస్ చైర్మన్ ఎన్నిక అనివార్యమైంది. ఇది వైసీపీలో అంతర్గత కలహాలకు వేదికగా మారింది. దీంతో ఉన్న వైస్ చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి బదులుగా చైర్మన్‌ని కూడా వదులుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడినట్లు తెలుస్తోంది. ఈ నెల 3వ తేదీ ఎన్నిక వాయిదా పడి 4వ తేదీన నిర్వహిస్తే సభ్యుల కోరం లేక నిలిచింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ 17వ తేదీన నిర్వహించేందుకు తిరిగి నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో వైస్ చైర్మన్ ఎన్నికపై వైసీపీలో నెలకొన్న అంతర్గత పోరు టీడీపీకు కలిసి వస్తుంది. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కౌన్సిలర్ ఉన్నం భారతిని వైస్ చైర్మన్‌గా టీడీపీ ప్రతిపాదిస్తుండగా -మిగతా 2 లో ...

ప్రమాద రహిత జిల్లా లక్ష్యం

హెల్మెట్ ధరించడం ఒక ఫ్యాషన్‌గా మారాలి... ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోకుండా రహదారుల భద్రత,నిబంధనలు పాటిస్తూ హెల్మెట్లను ధరించి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిద్దేందుకు భాగస్వాములు కావాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ద్విచక్రవాహనదారులకు పిలుపునిచ్చారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమం గాంధీనగర్‌లోని ఎన్జీజిఓ హోమ్‌లో శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై వాహనాలతో ప్రయాణించే సందర్భంలో జరుగుతున్న -మిగతా 2 లో ...

'స్వచ్ఛ మచిలీపట్నం చాంపియన్స్'కు కలెక్టర్ అభినందన-7లో...

(మొదటి పేజీ తరువాయి)

బడ్జెట్‌లో తిరువూరుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

ప్రజా పోరాటాలపై ఉద్యమించాలని పాలకపక్షాల అవలంబిస్తున్న అవినీతి ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ పోరాటం చేస్తుందని అన్నారు. పేట రామారావు, సుంకర వీరభద్రరావు లాంటి అమరవీరుల పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకుని స్థానిక సమస్యలపై ఉద్యమించాలన్నారు. వెనుకబడిన నియోజకవర్గాన్ని అభివృద్ధికి నిధులు కేటాయించాలని నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తెచ్చుకోవాల్సినటువంటి బాధ్యత స్థానిక శాసనసభ్యుల మీద ఉందని రాష్ట్ర ప్రభుత్వం మీద ముఖ్యమంత్రి మీద ఒత్తిడి తీసుకొని వచ్చి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించుకోవాలని ముఖ్యంగా కిడ్నీ బాధిత ప్రాంతాలలో కృష్ణా జలాల సరఫరాకు ప్రత్యేక నిధులు విడుదల చేయించుకోవాలని కిడ్నీ బాధితులకు డయాలసిస్ సెంటర్లు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. తిరువూరు నియోజకవర్గం పరిధిలో ఫ్లోరైడ్ సమస్యకు కారణం పాలకులే నని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు, సీపీఐ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకయ్య, తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరు వెంకటేశ్వరరావు, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల డేవిడ్, తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె సుభాని ,విస్సన్నపేట మండల కార్యదర్శి ఎం త్యాగరాజు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు చలమల సత్యనారాయణ, తిరువూరు కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ పల్లెపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులతో మర్యాదగా వ్యవహరించాలి

పెండింగ్ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించి తగ్గించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లను ఆశ్రయించే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సున్నితమైన భాషతో మాట్లాడాలని, వారితో మమేకమై సమస్యలను ఓపికగా విని ఫలితంగా బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలని పోలీస్ అధికారులకు సూచించారు. 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోగా చర్యలు చేపట్టి, పోర్టల్‌లో డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలన్నారు. 112 ఎమర్జెన్సీ నెంబర్ల నుండి వచ్చు కాల్స్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వాటిపై నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి అడ్మిన్ జె.వి.సంతోష్ , నరసరావుపేట డిఎస్పి కె.నాగేశ్వరరావు, సత్తెనపల్లి డిఎస్పి ఎం.హనుమంతరావు, గురజాల డిఎస్పీ జగదీష్, నరసరావుపేట. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి వెంకటరమణ, స్పెషల్ బ్రాంచ్-1 సిఐ బి.సురేష్‌బాబు-2 సిఐ పి.శరత్‌బాబు, ఆర్ఐలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

క్లిష్టంగా పిడుగురాళ్ల వైస్ చైర్మన్ ఎన్నిక

వైసీపీలోని మెజార్టీ వర్గం భారతికి మద్దతు తెలిపేలా ఆ పార్టీ వారే పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో పురపాలక సంఘాన్ని అభివృద్ధి పథంలో నడపాలన్న ప్రతిపాదనతో చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు టీడీపీతో లోపాయికారి ప్రయాణం సాగిస్తున్నట్లు వైసీపీ ఆరోపిస్తుంది. వైస్ చైర్మన్ గిరిని దక్కించుకునేందుకు కౌన్సిలర్ రేపాల రమాదేవి తమ పార్టీ సభ్యుల మద్దతును కోరుతుంది. కానీ పాలకవర్గంలో నెలకొన్న అంతర్గత విభేదం ఏకంగా మున్సిపాలిటీ వైసీపీ చేజారేలా చేస్తోంది. వైసీపీ తరఫున కౌన్సిలర్ రేపాల రమాదేవి, టీడీపీ తరఫున కౌన్సిలర్ ఉన్నం భారతి వైస్ చైర్మన్ కోసం తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో కొంతమంది వార్డు సభ్యులను వేరువేరు ప్రదేశాల్లో ఉంచి సోమవారం ఎన్నిక సమయానికి పురపాలక సంఘంలో అడుగుపెట్టేలా వ్యూహం రచించారు. ఈ నేపథ్యంలో పురపాలక సంఘం వైస్ చైర్మన్ పదవిని మెజారిటీ సభ్యులు మద్దతుతో టీడీపీ దక్కించుకునే అవకాశం మెండుగా కనిపిస్తుంది. సోమవారం ఇది జరిగిన వెంటనే పనిలో పనిగా చైర్మన్ కూడా సైకిల్ ఎక్కి మున్సిపాలిటీని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించేలా అడుగులు వేయబోతున్నట్లు తెలిసింది.

ప్రమాద రహిత జిల్లా లక్ష్యం

ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు కూడా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. చాలామంది వాహనదారులు తనకేమి ప్రమాదం జరగదు, తాను రోడ్డుపై చాలా జాగ్రత్తగా ఉంటాను అనే భ్రమలో ఉంటారన్నారు. కానీ ప్రమాదాలు అనేవి ఎప్పుడైనా, ఎవరికైనా జరగవచ్చు అనే స్పృహను కలిగి ఉండటం తప్పనిసరి అన్నారు. రహదారులపై వాహనదారుల భద్రతపై నిరంతరం అవగాహన ప్రచార కార్యక్రమాలు జిల్లా రవాణా, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే ఎన్నో ప్రాంతాలను గుర్తించి ప్రమాద నివారణ కోసం రహదారుల మరమ్మత్తులు చేయడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా రవాణాధికారి ఏ. మోహన్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం అనేది పౌరుల రక్షణ కోసమేనని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం. రాజుబాబు వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. సుహాసిని, నగర పాలక సంస్థ జోనల్ కమిషనర్ ప్రభుదాసు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రసన్న కుమార్, రవాణా శాఖ అధికారి ఆర్. ప్రవీణ్ కుమార్, నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ ఎస్. రాము, ఎన్సిసి సమన్వయకర్త రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల నుండి సంపద సృష్టి

ఎరుపు రంగు చెత్తబుట్టలో వేసి ఇంటి వద్దనే ఎరువును తయారీపై అవగాహన కల్పించే స్టాల్స్‌ను వీక్షించారు. దోమ కాటు వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా నగరపాలక సంస్థ ఫాగింగ్, స్ప్రేయింగ్, డ్రోన్ స్ప్రేయింగ్, యాంటి లార్వా ఆక్టివిటీస్ చేసే స్టాల్స్‌ను, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్‌ను పరిశీలించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన వాకథాన్ ర్యాలీను చీఫ్ సెక్రెటరీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ రాజీవ్‌నగర్‌లో ప్రారంభమై సుందరయ్యనగర్, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లో సాగిన ఈ ర్యాలీలో ఆయన ప్రజల వద్దకు వెళ్లి మూడు రంగుల చెత్త బుట్టల్లో వేయాల్సిన వ్యర్థాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్, సీపీ జివిజిఎస్‌వి.ప్రసాద్, ఇంచార్జ్ సీఎంవోహెచ్ డాక్టర్ సురేష్‌బాబు, జాన్ డైరెక్టర్ డాక్టర్ లత, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంహెచ్‌వో డాక్టర్ బాబుశ్రీనివాస్, బయాలజిస్ట్ సూర్యనాయక్, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ డీఈఓను కలిసిన ఎస్టీయూ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మేడికొండూరు మండల విద్యాశాఖాధికారి-1గా పనిచేయుచున్న జి.ఏసురత్నంను గుంటూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారిగా నియమించడం పట్ల ఎస్టీయూ గుంటూరు జిల్లా శాఖ పక్షాన ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారిని ఏఐఎస్‌టీఎఫ్ ఆర్థిక కార్యదర్శి సీహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు, ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు, ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డిలతో సంఘ నాయకులు కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు. నేడు జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్ సాయంత్రం హాజరును 5.30 గంటలకు వరకు లాక్ చేయడం వలన మారుమూల ప్రాంతాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుల అసౌకర్యాన్ని తెలియజేశారు. వారి దృష్టికి వివిధ సమస్యలను తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె.విజయబాబు, వై.శ్యాంబాబు, జి.జోజప్ప, జేవీఎస్ ప్రసాద్, షేక్ బాజీ, పి.డిబ్బయ్య, యు.మహంకాళి, ఎంపీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా ఆలపాటిని గెలిపించాలి

విశాలాంధ్ర,దుగ్గిరాల : స్థానిక ఎస్సీ కాలనీలలో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించా చారు. టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా దుగ్గిరాల గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి విజయం చేకూర్చాలని కోరుతూ కరపత్రాల ను పంపిణి చేసిన టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి శ్రీ గూడూరు వెంకట్రావు గారు, మంగళగిరి నియోజకవర్గ ఉపాధ్యాయ సంఘం (టిఎన్‌యుఎస్)అధ్యక్షులు శ్రీ వల్లూరు నరసింహారావు, ఉన్నాం ఝాన్సీ, నక్కా చిరంజీవి, పర్వతనేని హర్షవర్ధన్, పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర సంకల్పం కోసం శ్రమదానం

విశాలాంధ్ర-దాచేపల్లి : స్వచ్ఛ ఆంధ్ర సంకల్పంలో భాగంగా శ్రమదానం చేస్తామని దాచేపల్లి విద్యుత్ సబ్ డివిజన్ ఉద్యోగులు శనివారం ప్రతిజ్ఞ చేశారు. ఇక నుంచి ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తామని అందరూ ముక్త కంఠంతో ప్రతిజ్ఞ చేశారు. వారిలో డీఈఈ వీరేశ్వరరావు, ఏఏఓ సందీప్ కుమార్, జేఏఓ ఆశీర్వాదం, సబ్ ఇంజినీర్ వసంతలక్ష్మీ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వైష్ణవి విద్యార్థుల వీడ్కోలు సభ

విశాలాంధ్ర, తెనాలి : శ్రీ రామకృష్ణ కవి కళాక్షేత్రం లో శనివారం వైష్ణవి జూనియర్ కాలేజ్ విద్యార్థుల వీడ్కోలు సభ జరిగింది. కాలేజ్ కరస్పాండెంట్ పాటి బండ్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సెల్‌ఫోన్లు అధికంగా వాడి ఆరోగ్య సమస్యలు తెచ్చుకో వద్దని, మంచి ఆధునిక టెక్నాలజి అందిపుచ్చుకొని అభివృద్ధి పథంలో వెళ్ళాలని సూచించారు. విద్యారంగంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఉపాధ్యాయులు చెప్పిన బోధనలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. సిద్ధార్థ స్కూల్ ప్రిన్సిపాల్ ఖాశిం, ప్రశాంతి స్కూల్ ప్రిన్సిపాల్ రామచంద్రరావు ముఖ్యఅతిథులుగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థిని విద్యార్థులు నృత్యాలు, నాటికలు అందరిని అలరించాయి.

16న 'హోమియోపతి వైద్య విధానం'పై ఆరోగ్య సభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అవగాహన సంస్థ నిర్వహిస్తున్న ఆరోగ్య సభలలో భాగంగా స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఈ నెల 16న ఆదివారం ఉదయం 11 గంటల 'హోమియోపతి వైద్య విధానం'పై ఆరోగ్య సభ జరుగుతుందని ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆరోగ్య సభకు ప్రముఖ సీనియర్ హోమియోపతి వైద్యులు డాక్టర్ ఉప్పాల మారుతీనందన్ ముఖ్య వక్తగా పాల్గొంటారని, ఎన్నో సంవత్సరాలుగా హోమియో వైద్యం చేస్తూ అందరి ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు.

'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర'

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని మాచవరం, నల్లగార్లపాడు గ్రామాలలో శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. మాచవరం ఎంపియుపి స్కూల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించి అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా నల్లగార్లపాడు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇఓ డి.బ్రహ్మేశ్వరరావు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కృషి చేయండి

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి పట్టణాన్ని సుందర నందనంగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అందరూ స్వచ్ఛందంగా పనిచేసి స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న కోరారు. తెనాలి పట్టణంలో శనివారం ఆయన పలు వార్డులలో పర్యటించి మురుగు నీరు పారుదలకు, రోడ్లు పరిశు భ్రంగా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను తమ సిబ్బందికి తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశు భ్రతకు కృషి చేయాలన్నారు. అదేరీతిలో స్వచ్ఛత సేవలో భాగంగా బస్టాండ్ ఏరియాలో 70 మంది సిబ్బందితో పరిసరాలు మొత్తం డి.యం. ఆధ్వర్యంలో ఉదయం రెండు గంటలపాటు పరిశుభ్రం చేశారు. అందరిచేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 1197 / 2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between :
INDIAN BANK, Main Branch, Naaz Center, Guntur ,Rep.by its Authorised Officer/Manager ...Applicant
AND
M/s. TNSK Logistics, (Borrower) Rep. by its Prop. Thokala Nagaraju. & Others ...Defendents

To,
D-1:M/s.TNSK Logistics, (Borrower) Rep. by its Proprietor - Thokala Nagaraju.Registered Office: Dr.No.5-81,ST.Colony, Gandhi Bomma Center, Dharanikota(V),Amaravati(Md), Guntur - 522 020.
D-2: Thokala Nagaraju, S/o. T. Papa Rao
D-3: Thokala Venkayamma, W/o.T.Papa Rao (Guarantor) D2 & D3 are R/o. Dr.No.5-84, Dharanikota, ST Colony, Gandhi Bomma Center, Amaravati, Guntur - 522 020.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act.1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file Written statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **25-02-2025** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O. A. No. 1193 / 2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between :
INDIAN BANK, Narasaraopet Branch,Narasaraopet, Palnadu Dist.,Rep. by its Chief Manager. ...Applicant
AND
M/s.CLAAPS Enterprises,(Borrower)Rep.by its Prop. -Mandula Venkateswarlu. & Another ...Defendents

To,
D-1:M/s. CLAAPS Enterprises, (Borrower),Rep. by its Proprietor - Mandula Venkateswarlu,R/o.H.No.11-31-491/A, Balaiah Nagar, Besides Bethat Church, Narasaraopet, Palnadu District - 522 601.
D-2: Mandula Venkateswarlu, S/o. Pothu Raju, R/o. H.No.11-31-491/A, Balaiah Nagar, Besides Bethat Church, Narasaraopet, Palnadu District-522 601.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act.1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file Written statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **28-02-2025** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

గంజాయి కేసులో ఒకరి అరెస్ట్

విశాలాంధ్ర-తాడేపల్లి : గంజాయి కేసులో గత నాలుగేళ్లుగా తప్పించుకొని తిరుగుతున్న ముద్దాయిని అరెస్టు చేసినట్లు తాడేపల్లి సీఐ కళ్యాణ్ రాజు తెలిపారు. శనివారం తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో సీఐ కళ్యాణ్ రాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఉత్తర్వులు మేరకు డీఎస్పీ మురళీకృష్ణ నేతృత్వంలో 2021 సంవత్సరంలో నమోదైన గంజాయి కేసులో తాడేపల్లికి చెందిన కట్ట రత్తయ్యను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఖాజావలి, సిబ్బంది పాల్గొన్నారు.

దళిత యువకుడి చేతులపై దాడి హేయం

విశాలాంధ్ర-రొంపిచర్ల : బుల్లెట్ బండి నడిపాడని దళిత యువకుడి చేతులపై కత్తులతో దాడి చేయడం హేయమైన చర్య అని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్‌కుమార్ అన్నారు. మండలంలోని నల్లగార్లపాడులోని అంబేద్కర్‌నగర్‌లోని డీబీహెచ్‌పీఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలోని శివగంగా జిల్లాలో మేల్‌పిడవూరు గ్రామానికి చెందిన అయ్యాసామి శివగంగాలోనే ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడని, అయ్యాసామి బుల్లెట్ బండి కొనుక్కొని రోజూ దానిపై కాలేజీకి వెళ్తుండడంపై గ్రామంలోని కొందరు అగ్రవర్ణాల యువకులు ఆగ్రహించి అయ్యాసామి బుధవారం కళాశాలకు బుల్లెట్‌పై వెళ్తుండగా ముగ్గురు అగ్రవర్ణాల యువకులు అడ్డుకుని కత్తులతో ఆ యువకుడు రెండు చేతులపై దాడి చేశారని, రక్తపు మడుగులో ఉన్న అయ్యాసామిని చుట్టుపక్కల వారు మధురై రాజాజీ ఆసుపత్రికి తరలించారన్నారు. ఇదిలా ఉండగా అయ్యాసామి కుటుంబం ఆసుపత్రికి వెళ్లిన సమయంలో ఆ ముగ్గురు యువకులు అయ్యాసామి ఇంటికి వెళ్లి ఇంట్లో వస్తువులను ధ్వంసం చేశారన్నారు. అయ్యాసామిపై దాడి చేసిన ముగ్గురు యువకులపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేసి అరెస్టు చేసిన పోలీసులు తక్షణమే నిందితులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అప్పారావుకు నివాళి

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పోలకంపాడు మూడు బొమ్మల సెంటర్ 18వ వార్డు నాయకుడు గుడిపూడి అంజిబాబు అన్న గుడిపూడి అప్పారావు శనివారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న వైసీపీ మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ దొంతి రెడ్డి వేమారెడ్డి, అప్పారావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు లోడగల గణపతి, లోడగల మురళీకృష్ణ, పీతల వెంకటేశ్వరరావు, లంకె సాంబశివరావు, గుడిపూడి నాగరాజు, పల్లా అరవింద్, మువ్వల సాయికుమార్, గుడిపూడి సాయి తదితరులు ఉన్నారు.

రైల్వే స్టేషన్‌లో ఒకరి మృతి

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు రైల్వే స్టేషన్ వద్ద శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి (65) మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం యాచకత్వం చేసుకొని రైల్వేస్టేషన్‌లో తలదాచుకుంటున్న వ్యక్తి తెల్లవారుజామున నోటి వెంట నురుగులు వచ్చి మృతి చెందాడని తెలిపారు. బాపట్ల రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముస్లింల ఆత్మబంధువు చంద్రబాబు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ముస్లింల సంక్షేమానికి సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో ఉన్నారు అనడానికి నిదర్శనం రంజాన్ తోఫా, పవిత్ర రంజాన్ మాసంలో ఉద్యోగస్తులకు గంట సడలింపు ఇస్తూ జీఓ జారీ చేయడమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ ఒక ప్రకటనలో అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఓ గంట ముందుగానే ఇంటికి వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఇవాళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల 2 నుంచి 30వ తేదీ వరకూ రంజాన్ మాసం మొత్తం ఇలా అన్ని ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు గంట ముందు ఇళ్లకు వెళ్లేందుకు అవకాశం కల్పించింది. ఇందులో టీచర్లు, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇలా అందరికీ వెసులుబాటు ఇచ్చారని మహమ్మద్ ఖలీలుద్దీన్ పేర్కొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి : కేతినేని అగస్టీన్

విశాలాంధ్ర-మేడికొండూరు : అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్, ఉపాధ్యక్షులు షేక్ కరిముల్లా కోరారు. మండల పరిధిలోని పేరేచర్ల గ్రామంలో వి.శ్రీనివాసమూర్తి అధ్యక్షతన వారి ఇంటిలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ 8 రాష్ట్రాల్లో 32 లక్షల మందిని రూ.7 వేల కోట్లు, మన రాష్ట్రంలో 19.52 లక్షల మందికి రూ.3865 కోట్ల భారీ ఆర్థిక కుంభకోణానికి పాల్పడి 2015 జనవరి 5న కంపెనీ మూతపడటంతో అగ్రిగోల్డ్ బాధితులు రోడ్డున పడటం జరిగిందన్నారు. ఆ సమయంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు గౌరవాధ్యక్షులుగా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని, గత పది సంవత్సరాల నుంచి అనేక శాంతియుత పోరాటాలు చేయటం వాటి ఫలితంగా గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో 142 మందికి రూ.5 లక్షలు చొప్పున మరణించిన అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని పోలీస్ స్టేషన్‌లలో పోలీసులు చేత బాధితుల బాండ్లు నమోదు చేపించడం జరిగిందని, రూ.250 కోట్ల కార్పస్ ఫండ్ ఇచ్చి, హైకోర్టులో జమ చేయడం జరిగిందన్నారు. బాధితులకు పూర్తిగా న్యాయం జరగనందున 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును అగ్రిగోల్డ్ బాధితులు ఓట్లు వేయకుండా ఇంటికి పంపించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి న్యాయం చేయాలన్నారు. త్వరలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అగ్రిగోల్డ్ ఆస్తులను కాపాడుటకు, వ్యవసాయ భూములను చిన్న చిన్న కమతాలుగా, ఇళ్ల స్థలాలకు పనికొచ్చే భూములను ప్లాట్లుగా విభజించి బహిరంగ వేలం ద్వారా బాధితులకు, ఇతర కొనుగోలుదారులకు విక్రయించి డిపాజిట్‌దారులకు న్యాయం చేయాలని, అన్యాక్రాంతమవుతున్న అగ్రిగోల్డ్ ఆస్తులను ప్రభుత్వం కాపాడుటకు మండల రెవెన్యూ, పోలీస్ అధికారులను బాధ్యులుగా నియమించాలని కోరారు. ఈ సమావేశంలో జీవీ రమణ, బి.రాములు, ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫిరంగిపురంలో...

ఫిరంగిపురం గ్రామంలో మాదాను చిన్నప్ప అధ్యక్షతన షేక్ కరిముల్లా ఇంటిలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ ఆస్తులను కాపాడుటకు, బాధితుల డిపాజిట్లు చెల్లించుటకు ప్రత్యేక కమిటీని ప్రభుత్వం సత్వరమే ఏర్పాటు చేయాలని, అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలని, వ్యవసాయ భూములను చిన్న చిన్న కమతాలుగా, ఇండ్ల స్థలాలకు పనికొచ్చే భూములను ప్లాట్లుగా విభజించి బహిరంగ వేలం ద్వారా బాధితులకు, ఇతర కొనుగోలుదారులకు విక్రయించి డిపాజిట్‌దారులకు న్యాయం చేయాలని, అన్యాక్రాంతమవుతున్న అగ్రిగోల్డ్ ఆస్తులను ప్రభుత్వం కాపాడుటకు మండల రెవెన్యూ, పోలీస్ అధికారులను బాధ్యులుగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి.అంతోని రాజు, ఎం.చిన్నప్ప, పెరికల మేరీ పద్మ, పి.మనోహర్ జోషి పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్‌కు నివాళులు

విశాలాంధ్ర-దుగ్గిరాల : రైల్ పేటలోని రిక్షా స్టాండ్ దగ్గర శనివారం గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయమని టీడీపీ వాణిజ్య విభాగ గూడూరు వెంకట్రావు తెలిపారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గూడూరు మాట్లాడుతూ పాటలు, రచనల ద్వారా ప్రజలను జాగ్రుతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మిక వేత్త శ్రీ సేవాలాల్ మహారాజ్. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల సుగాలని కాలనీ వాసులు మరియు తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గుడూరు వెంకటరావు, శంకర్ నాయక్, వెంకటేశ్వర నాయక్, లక్ష్మానాయక్,రమేష్ నాయక్, సందీప్ నాయక్, చక్రవర్తి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగుపడాలని ఎంఈఓ డి.బ్రహ్మేశ్వరరావు అన్నారు. మండలంలోని రొంపిచర్ల, సంతగుడి పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, వి.రెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్‌లో శనివారం క్లస్టర్ సమావేశములు జరిగాయి. ఈ సమావేశములను ఎంఈఓ డి.బ్రహ్మేశ్వర రావు పర్యవేక్షించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో తరగతుల వారీగా ఈ నెలలో పూర్తయిన సిలబస్‌పై సమీక్షించారు. విద్యా బోధన మెరుగుపడే దుకు పాటించాల్సిన మెలకువలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా హెచ్ఎంలు బీఎం సుభాని, పి.శ్రీనివాసరావు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.రవినాయక్, ఆయా స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర'

విశాలాంధ్ర-అమరావతి : స్థానిక మండల ప్రజా పరిషత్ అధికారిని టి.పార్వతి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమరావతిలోని ప్రభుత్వ కార్యాలయాలు పరిసరాలను పరిశుభ్రంగా చేసి అంటువ్యాధులను పారద్రోలాలని అన్నారు.

పాస్ పోర్ట్ పోయినది

పల్నాడు జిల్లా ఈపూరు మండలం బొగ్గరం గ్రామానికి చెందిన **చేరుకూరి వెంకట శ్రీరాములు** అను నేను ఫిబ్రవరి **10వ** తేదిన జిరాక్స్ నిమిత్తం బొగ్గరం నుండి వినుకొండకు వస్తుండగా మార్గ మధ్యంలో **N9546643** అను నెంబరు గల ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది. సదరు పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికినచో మాకు సమాచారం తెలియ పరచగలరని కోరుచున్నాము. మా సెల్ నెంబర్ **9493494897**

నా భర్తను కానిస్టేబుల్ కిడ్నాప్ చేశాడు

భార్య ఆరోపణ

విశాలాంధ్ర-దాచేపల్లి : దాచేపల్లి పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న ఓ కానిస్టేబుల్ తన భర్తను కిడ్నాప్ చేశాడని భార్య మాధవి ఆరోపించారు. శనివారం నరసరావుపేటలో ఎస్పీ కార్యాలయంలో ఆమె ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ తన భర్త నారాయణపురంలోని ఓ బ్యాంకులో గోల్డ్ అప్రయిజర్‌గా చేస్తున్నాడు. అయితే ఒక కానిస్టేబుల్ వద్ద గతేడాది ఆగస్టులో అవసరాల కోసం రూ.3 లక్షల అప్పు తీసుకున్నాం. అందులో 20 రోజుల కితం రూ.లక్ష ఇచ్చాం. రోజుకు రూ.3 వేల చొప్పున వడ్డీ కడుతున్నాం. అయినా ఈ మధ్యకాలంలో ఇంకా వడ్డీ డబ్బులు ఇవ్వమని వేధిస్తున్నాడు. దాంతో అతని వేధింపులు తట్టుకోలేక తన భర్త నరసరావుపేట వెళ్లి తలదాచుకున్నాడు. ఆ కానిస్టేబుల్ అక్కడికి కూడా వెళ్ళి ఇబ్బందులు పెడుతున్నాడు. నా భర్తతో పాటు మా మామయ్యను కూడా ఇటీవల పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి చిత్రహింసలకు గురిచేశాడు. దాంతో నా భర్త కనిపించడం లేదు. కానిస్టేబుల్ కిడ్నాప్ చేశాడని అనుమా నంగా ఉంది. ఆ కానిస్టేబుల్ తాజాగా గురజాలలో పనిచేస్తున్నాడు. నేపథ్యంలో నరసరావుపేటలో ఎస్పీ కార్యాలయంలో ఆ కానిస్టేబుల్‌పై ఫిర్యాదు చేశాం. నా భర్తను సురక్షితంగా ఇంటికి చేర్చి నాకు నా కుటుంబానికి న్యాయం చేయాలని పోలీసు ఉన్నతాధికారులను వేడుకుంటున్నాను.

KALLAM TEXTILES LIMITED

CIN-L18100AP1992PLC013860
NH-5, Chowdavaram, GUNTUR - 522 019.
Ph: 0863 - 2344010, 16 Fax: 0863-2344000,
E-mail Ids: corp@kallamtextiles.in, accsp@kallamtextiles.in
GSTIN: 37AAACK9363M1ZY

EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31th DECEMBER, 2024

(Rs. In Lakhs, except per share data)

PARTICULARS	Quarter Ended			Nine Months Ended		Year Ended
	31.12.2024	30.09.2024	31.12.2023	31.12.2024	31.12.2023	31.03.2024
	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
Total income from operations (net)	6337.72	7238.04	7817.25	19183.36	30544.02	36738.19
Net Profit/(Loss) for the period (Before tax, exceptional and extraordinary items)	(1727.97)	(1903.62)	(1675.39)	(5079.99)	(3991.21)	(5611.61)
Net Profit/(Loss) for the period (Before tax and after exceptional and extraordinary items)	(2490.34)	(1903.62)	(1675.39)	(5842.36)	(3991.21)	(5611.61)
Net Profit/(Loss) for the period (After tax and after exceptional and extraordinary items)	(1622.29)	(1294.31)	(1117.53)	(3853.60)	(2646.95)	(3744.79)
Total Comprehensive income/(Loss) for the period (includes profit after tax and other comprehensive income net of tax)	(1623.43)	(1281.97)	(1105.19)	(3830.07)	(2609.94)	(3675.36)
Equity Share Capital	1056.21	1056.21	1056.21	1056.21	1056.21	1056.21
Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)						3939.93
Earnings Per Share (EPS) (of 2/- each)						
a) Basic & Diluted EPS before extraordinary items	(3.07)	(2.45)	(2.12)	(7.30)	(5.01)	(7.09)
b) Basic & Diluted EPS after extraordinary items	(3.07)	(2.45)	(2.12)	(7.30)	(5.01)	(7.09)

Note: The above mentioned results are an extract of the detailed format of Unaudited Financial Results for the Quarter and Nine months ended 31st December, 2024 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of Unaudited Financial Results for Quarter and Nine month ended 31st December, 2024 are available on the Stock Exchange website. (www.bseindia.com) and the Company's Website (www.ksml.in)

For Kallam Textiles Limited
Sd/- P. Venkateswara Reddy
(Managing Director)
DIN : 00018677

Place : Chowdavaram
Date : 14-02-2025

ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు సేవా సంస్థలు ముందుకు రావాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత సమాజంలో నెలకొన్న ఆర్థిక అసమానతలను తగ్గించడానికి గ్రేస్ లైఫ్ ఫౌండేషన్ లాంటి వేలాది సంస్థలు ముందుకు రావాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక బ్రాడీపేటలో ఉన్న కొరటాల మీటింగ్ హాల్‌లో గ్రేస్ లైఫ్ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ స్థూల జాతీయోత్పత్తిలో ఇండియా ప్రపంచంలో 5వ స్థానంలో ఉందని, మానవ వనరుల అభివృద్ధి సూచికలో భారత్ 134వ స్థానంలో ఉండటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. భారతదేశంలో కేవలం ఒక్క శాతం ప్రజల చేతుల్లో 40 శాతం సంపద, 22 శాతం ఆదాయం కలిగి ఉన్నారని, అట్టడుగున ఉన్న 50 శాతం ప్రజల చేతుల్లో కేవలం 10 శాతం మాత్రమే సంపద ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రేస్ లైఫ్ ఫౌండేషన్ లాంటి సంస్థల కృషి అవసరమని, గుంటూరు నగరంలో కార్మెల్ సేవా సదన్, రుద్ర ఛారిటబుల్ ట్రస్ట్, కోవిడ్ ఫైటర్స్, అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్, అమ్మ హెల్పింగ్ ఫౌండేషన్, కెబిఆర్ ఫౌండేషన్, విజయ బ్లడ్ ట్రస్ట్, మానవత, నేస్తం లాంటి సంస్థలు బహుముఖ సేవా కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమని కొనియాడారు. అనంతరం గ్రేస్ లైఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విట్సన్ పాల్ మాట్లాడుతూ గత 6 సంవత్సరాలుగా నిరు పేదలకు పౌష్టికాహారం అందిస్తూ, వైద్య శిబిరాలు నిర్వహిస్తూ రక్తదానం, అవయవ దానం పట్ల అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన రక్తదాన కార్యక్రమంలో 20 మంది యువత స్వచ్ఛందంగా విజయ బ్లడ్ ట్రస్ట్‌కు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సేవా సమితి అధ్యక్షులు భగత్‌సింగ్, గ్రేస్ విక్టర్ సీడ్స్ అధినేత ఇజ్రాయిల్, జాన్సన్, అన్ని అబ్రాడ్ సీఈఓ వివేక్ రాజ్, నేస్తం సహ వ్యవస్థాపకులు టి.ధనంజయ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర'

విశాలాంధ్ర-నూజెండ్ల : స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిషత్ కార్యాలయం, మండలంలోని అన్ని సచివాలయాల్లో నిర్వహించారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి అన్నారు. కార్యాలయంలోపల, బయట చుట్టూ పరిసరాలను శుభ్రం చేసుకోవడం, కార్యాలయంలో పర్నిచర్ రికార్డులు, కార్యాలయ గోడలు, టెర్రస్‌పైన మొలిచిన మొక్కలను తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ అల్లాబక్షు, ఏపీఓ ఆంజనేయరాజు, ఆయా సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, టెక్నికల్ అసిస్టెంట్స్ భాస్కరరెడ్డి, సతీష్, సీఓ కొండయ్య, ప్రసాద్, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

చిలువూరులో స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద్ర

విశాలాంధ్ర-దుగ్గిరాల : చిలువూరులో నెలలో మూడో శనివారంలో భాగంగా అధికారులు స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి, 20 మంది పారిశుధ్య సిబ్బందికి దుస్తులు, ఒంటి సబ్బులు, కొబ్బరినూనె, గ్లౌజులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి,ప్రతిజ్ఞ జరిపి,గ్రామ సెంటర్లో మానవహారం నిర్వహించి, ఇంటింటికి వెళ్లి తడిచెత్త, పొడిచెత్త వేరు చేసే విధానంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు, తహసిల్దార్ ఐ.సునీత, ఎంఈఓ కాజా శ్రీనివాసరావు, ఆర్ఐ త్రివేణి, జీవి సుబ్బారావు, ఇఓపిఆర్డి జవహర్లాల్ నెహ్రూ, ఏపీఎం సురేష్, పాల్గొన్నారు.

వినుకొండలో...

మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆదేశాల మేరకు మూడవ శనివారం థీమ్ సోర్స్ సెగ్రిగేషన్ అవేర్నెస్ క్యాంపెయిన్ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం వినుకొండ పట్టణంలోని ఏబీఎం కాంపౌండ్ 10 వ వార్డులో ప్రజలకు మూడు డబ్బాల వాడకం చెత్తను వేరు(తడి, పొడి మరియు గృహ సంబంధిత ప్రమాదకర) చేయుట అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్. ఇస్మాయిల్ , వార్డు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కాకుమానులో...

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి.వెంకటస్వామి ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించారు.

శివాలయంలో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర'

విశాలాంధ్ర-పెదకాకాని : శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ తానాచార్యులు, ప్రధాన అర్చకులు, వేద పండితులు, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

8న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-మాచర్ల : మార్చి 8న జాతీయ లోక్ ఆదాలత్ జరగనున్నట్టు మండల న్యాయ సేవా కమిటీ అధ్యక్షులు, మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాస్ కళ్యాణ్, మరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.ప్రశాంత్ తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ వేదికపై రాజీపడదగిన సివిల్, క్రిమినల్, ఫ్రీ లిటికేషన్, భరణం, బ్యాంకు, గృహహింస వంటి కేసులను పరిష్కరించుకోవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శివజ్యోతికి డాక్టరేట్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం హైదరాబాదు వారు స్థానిక హిందూ ఫార్మశి కళాశాల ఫార్మాస్యూటికల్ బయో టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, విభాగాధిపతి జొన్నా శివజ్యోతికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం తెలిపారు. నెల్లూరు స్వాతి కాలేజీ ఆఫ్ రీసెర్చ్ డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ కడింపాటి కిషోర్ కుమార్ పర్యవేక్షణలో 'పుల్లులనేజ్, లాకేజ్ యొక్క సూక్ష్మజీవుల నుంచి ఉత్పత్తి, శుద్ధీకరణ: జీవ సంబంధమైన అనువర్తనాలు' అనే అంశంపై పరిశోధన చేసినందుకు శివజ్యోతి డాక్టరేట్ సాధించారన్నారు. ఈ మేరకు శనివారం కళాశాల ప్రాంగణంలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధన రావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, శివజ్యోతికి అభినందనలు తెలిపారు.

రోడ్డు భద్రత కోసం విద్యార్థుల ప్రదర్శన

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రయాణికులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని కోరుతూ స్కాలర్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం ప్రదర్శన నిర్వహించారు. దాచేపల్లి, నారాయణపురం ప్రధాన వీధుల్లో ప్ల కార్డులు పట్టుకొని విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం బంగ్లా కూడలి ప్రాంతంలో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాసరెడ్డి, లోకేష్, ప్రిన్సిపాల్ రంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిసరాలు బాగుంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పరిసరాలు బాగున్నప్పుడే ఆ గ్రామంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పల్లపాటి లింగరాజు తెలిపారు. 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'లో భాగంగా ఫిరంగిపురం మండలం, మునగపాడు గ్రామంలో పరిసరాల పరిశుభ్రత గురించి ఆ గ్రామంలోని ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పి.పాపులమ్మ, ఆశ కార్యకర్తలు ఎం.అరుణ, వై.రమణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర-అమరావతి : అమరావతిలోని కొలువు తీరి ఉన్న శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.సునీల్ కుమార్, అమరావతి తహశీల్దార్ డానియేలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ శాఖ అధికారులు అమరావతి మండల వైద్యాధికారి వై.చందులాల్, టూరిజం శాఖ మేనేజర్ మణికుమార్, స్థానిక ఎంపీడీఓ టి.పార్వతి, అమరావతి పంచాయతీ కార్యదర్శి శివరాం, సీఐ అచ్చయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆలయ అధికారులు, సంస్థలు, అధికారులు పాల్గొన్నారు.

మాట, చేతల అదుపుతో ఆధ్యాత్మికత : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : ఇతరులకు మనం చేసిన మంచి, చెడు కర్మరూపంలో తిరిగి వస్తుంటాయని, మాట, చేతలను అదుపులో ఉంచుకోవడానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం మరొకటి లేదని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఎప్పుడు, ఎక్కడ చేసిన వాటికి అప్పుడు, అక్కడే అనుభవించాల్సి వస్తుందని గుర్తు పెట్టుకోవడం, పాపభీతి, దైవ చింతన ఉంటే జీవితంలో ఇబ్బందులు తప్పుతాయన్నారు. వినుకొండ శ్రీనివాస నగర్ లో శ్రీ పరివార దేవతాసహిత గంగా, గౌరీ, సమేత కైలాశేశ్వర స్వామి, కాలభైరవ, వినాయకుడు, అయ్యప్పస్వామి, కుమార స్వామి అభయాంజనేయస్వామి వార్ల జీవ ధ్వజ స్థిర ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు.

అంగన్వాడిలకు 'పోషన్ భి పట్టాయి భి'పై అవగాహన

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ పోషన్ భి పట్టాయి భి కార్యక్రమంపై అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కలిగి ఉండాలని పల్నాడు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమాదేవి అన్నారు.. వినుకొండ అర్బన్ ఏపీ గురుకుల ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ స్కూల్ నందు 13, 14 ,15 నేటితో శిక్షణా తరగతులు ముగిశాయి. ఈ శిక్షణ తరగతులను వినుకొండ పట్టణ సూపర్వైజర్ శ్రీలత, సిడిపిఓ అనురాధ వీరి ఆధ్వర్యంలో తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల అభివృద్ధి కోసం మూడు రోజులపాటు పోషణ్ భి పట్టాయ్ భి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అవగాహన కార్యక్రమంలో ఉమాదేవి మాట్లాడుతూ. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ 1975 అక్టోబర్ రెండవ తేదీన ప్రారంభమైందని, అప్పటినుండి కేంద్ర ప్రభుత్వం దశలవారీగా అంగన్వాడి సెంటర్ ను అనేక విధాలుగా కార్యక్రమాలను రూపొందించి అభివృద్ధి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులు పాటు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు శివశక్తి ఫౌండేషన్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వినుకొండ : బొల్లాపల్లి మండలం ఘాటి తండాలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి వంట సామగ్రి, నిత్యావసర సరుకులు, 25 కిలోల బియ్యం, దుస్తులు, రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. వినుకొండలోని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కార్యాలయంలో బొల్లాపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి సంబంధిత సాయం అందజేశారు. బొల్లాపల్లి మండలం ఘాటి తండాకు చెందిన బాబు నాయక్ నివాసం ఉంటున్న గుడిసె బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయింది. విద్యుదాఘాతంతో మంటలు చెలరేగి దగ్ధమైంది. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ తరఫున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బొల్లాపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జరపాల గోవింద నాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆలపాటి గెలుపు కోసం కూటమి ప్రచారం

విశాలాంధ్ర-దాచేపల్లి : కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం టీడీపీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం కూటమి శ్రేణులు దాచేపల్లి, నారాయణపురం తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రుల ఇళ్ళకు వెళ్ళి ఆలపాటిని గెలిపించాలని కోరారు. వారిలో నడికూడి పూర్వ పంచాయతీ వార్డు మాజీ సభ్యుడు వట్టెపు సుందరరావు తదితరులు ఉన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం ఇంటర్మీడియట్ సైన్సు గ్రూపు విద్యార్థులకు ఈనెల 18వతేదీ వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలు శనివారం ప్రారంభమైనాయి. తొలి రోజు31 మంది బైపీసీ విద్యార్థులకు బోటనీ అంశంలో ప్రాక్టికల్ పరీక్షలు రెండు బ్యాచులకు ఉదయం, మధ్యాహ్నం నిర్వహించారు. ఆ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డి.సుధాకర్, ముఖ్య పర్యవేక్షణాధికారిగా వ్యవహరించగా విజయవాడ శర్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రవీణ్ పరీక్షా అధికారిగా వ్యవహరించారు.

ఆలపాటికి ఘన విజయం అందించాలి

విశాలాంధ్ర-పెడన : ఎమ్మెల్సీ ఎన్నికల్లో కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా బరిలో నిలిచిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్(రాజా)కు ఘన విజయం అందించాల్సిందిగా పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య విజ్ఞప్తి చేశారు. శనివారం పెడన పట్టణంలో 20,21,22,23 వార్డులలో ఎమ్మెల్సీ ఓటర్లను ఇంటింటా కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామలయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ లక్ష్యాలను, ఆకాంక్షలను వివరించి మద్దతు కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజా కు వేసి విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులి. రవీంద్రనాథ్,ఉమ్మి టి. వెంకటేశ్వరరావు, యక్కల. శివ ప్రసాద్, ఉజ్జి. పైడిరాజు, యర్రా. రాజా తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

విశాలాంధ్ర-వత్సవాయి : స్థానిక బాలికోన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ-పఢాయి భీ శిక్షణ కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీభార్గవి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డా.అనిల్ కుమార్ పాల్గొని పుట్టుక లోపాలు ఉన్న చిన్నారుల ఎదుగుదల లోపాలు గురించి వివరించారు. ఆరోగ్యశ్రీ పరిధిలో అందించే వైద్య సేవలను గురించి ఆడవారిలో సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ను ముందుగానే ఎలా గుర్తించాలి, నివారణ సూచనలు అందించారు. కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కర్లపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ వికలత్వా నికి సంబంధించిన సర్టిఫికెట్లు సదరం క్యాంపులోనే అందిస్తారని ప్రభుత్వం నుండి వచ్చే పెన్షన్ సౌకర్యం గురించి తెలియజేశారు. అనంతరం సిడిపిఓ లక్ష్మీభార్గవి నవచేతన ఆక్టివిటీస్, ఆదార్ శిలా ఆటల ఆధారిత విద్య గురించి వివరించి స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.శారద అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పెడన: ఈనెల 27న జరగనున్న కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పెడన తహసీల్దార్ కూనప రెడ్డి. అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మన్నెం గోపాలరావు, నేతృత్వంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఓటింగ్ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ర్యాలీ అనంతరం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్య విజయానికి పునాది అవుతుందని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు.

కొమ్మారెడ్డి విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసలు

విశాలాంధ్ర-బంటుమిల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా కృష్ణాజిల్లా రవాణా శాఖాధికారులు స్థానిక కొమ్మారెడ్డి పాఠశాలలో విద్యార్థులకు గత నెల 21న నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు శనివారం మచిలీపట్టణం కలెక్టరేట్ కార్యాలయంవద్ద కలెక్టర్ డికె బాలాజీ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీలో ఎ.హనీశ్రీ (10 వ తరగతి) ప్రథమ స్థానం ,వి.భావన (8వ తరగతి) ద్వితీయ స్థానం, చిత్రలేఖన పోటీలో ఎస్ గీతికా ప్రియ (8 వ తరగతి) ప్రథమ స్థానం ,క్విజ్ పోటీలో టి లాస్య (10వ తరగతి) ప్రథమస్థానం,సిహెచ్ లిఖిత (9వ తరగతి) ద్వితీయ స్థానాలను సాధించి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం ఆనందంగా ఉందని ఆ పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, కరస్పాండెంట్ శోభ ,ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివసరావు ,ఉపాధ్యా యిని ,ఉపాధ్యాయులు ఉన్నారు. 10 తరగతి శ్రీ పబ్లిక్ పరీక్షలు జరగడం వల్ల వెళ్లలేని ముగ్గురు విద్యార్థులకు ఉపాధ్యాయిని డి.స్నేహమాధురికి బహుమతులు అందజేశారని ఆయన తెలిపారు

ఆలపాటి గెలుపునకు టీడీపీ నేతల వ్యూహం

విశాలాంధ్ర-కూచిపూడి: కృష్ణా గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపునకు చేపట్టవలసిన ప్రచార కార్యక్రమంపై శనివారం మొవ్వలో టిడిపి సీనియర్ నేత, బార్లపూడి సాగు నీటి వినియోగదారుల సంఘ అధ్య క్షుడు తాతినేని పూర్ణచంద్రరావు ఆధ్వ ర్యంలో సమావేశం నిర్వహించారు. మండలంలో మొత్తం 1260 పట్టభద్రుల ఓట్లు ఉండగా ప్రతి 30 మంది ఓటర్లకు ఒక కో ఆర్డినేటర్ని నియమించి ప్రతి ఓటర్ని కనీసం 3 సార్లు కలిసి ఓటును అభ్యర్థించాలని అధిష్టానం ఆదేశించిన రీతిలో ప్రణాళిక రూపొందించుకొని ప్రచారం నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా తొలిగా మొవ్వలో ప్రచారం చేపట్టి రాజేంద్రప్రసాద్కు ఓటు వేయాల్సిందిగా పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించటానికి తీసుకున్న నిర్ణయాన్ని అమలు పరిచారు. పొరుగు ప్రాంతాలలో ఉన్న ఓటర్లు సైతం వచ్చి ఓటు వేసేందుకు అవగాహన కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈడే నాగేశ్వరరావు, కార్యదర్శి పొట్లూరి బ్రహ్మేశ్వర రావు, బ్యాంకు విశ్రాంత అధికారి మండవ (బుజ్జి)కోటేశ్వర రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మండవ రత్నగిరి రావు, మండల టిడిపి మాజీ అధ్యక్షుడు మండవ శ్రీ కృష్ణ, పార్టీ నాయకులు శీలం బాబూ రావు, మండవ పిచ్చేశ్వర రావు, వీరంకి శ్రీనివాస రావు, మండవ రాంబాబు, మండవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రీసర్వే: కలెక్టర్

విశాలాంధ్ర - గూడూరు : భవిష్యత్తులో ఎటువంటి భూ వివా దాలకు తావు లేకుండా భూముల రీ సర్వే పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం గూడూరు మండలం కలపటం గ్రామంలో రీసర్వే ప్రక్రియను ఆయన రైతుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో ఎటువంటి భూ సమస్యలు ఉత్పన్నం కాకుండా రీసర్వే జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని రీ సర్వే చేపడుతున్నామని, ప్రభుత్వం రూపొం దించిన రీసర్వే ఎస్ఓపి మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కింద జిల్లాలో ఎంపిక చేసిన 23 గ్రామాలలో ప్రతి గ్రామానికి నాలుగు టీంలు, కమ్యూనికేషన్ టీం రీసర్వేలో పాల్గొనడం జరుగుతుందన్నారు. రైతుల సమక్షంలో వారి ఆమోదంతో నే రీసర్వే చేసేందుకు రెవెన్యూ, సర్వే అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ఎడి యన్. జోషిలా, రీ సర్వే డిటిలు, మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్లు, విఆర్ఓ, గ్రామ సర్వేయర్లు, పాల్గొన్నారు.

భవానీ హాస్పటల్లో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్) : పేదవారికి కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు తాము ప్రణాళిక సిద్ధం చేశామని భవానీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెనిగళ్ల చంద్రశేఖర్ అన్నారు. శనివారం భవానీపురంలోని భవానీ హాస్పటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 నుండి 25 తేదీ వరకు 10 రోజులు పాటుగా ప్రతి ఒక్కరికీ రూ 2 వేల విలువైన వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. ఈ శిబిరానికి సంబంధించి బ్రోచరు ను వైద్య బృందం ఆవిష్కరించారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 12 గంటలు వరకూ ఈ వైద్య సేవలు అందించేందుకు తామంతా సిద్ధంగా ఉంటామని వారు ప్రకటించారు. విజయవాడ నగరంలో 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందించే ""క్యాథ్ ల్యాబ్, డయాలసిస్"" సౌకర్యం కలిగిన ఏకైక ఆసుపత్రి తమదని వారు వివరించారు. ఈ పదిరోజుల పాటుగా తాము అందించే ఈ ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని వైద్యులు ఈ సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఏ శివరామకృష్ణ, ప్రముఖ నెఫ్రాలజిస్టు డాక్టరు భారతి కొసినబోయిన, చీఫ్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్, ఎన్ పి దిలీప్ కుమార్, ప్రముఖ ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ సి హెచ్ వెంకట్, ప్రముఖ యూరాలజిస్టు డాక్టరు అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

నెమలి దేవస్థానంలో వేలం పాట

విశాలాంధ్ర-గంపలగూడెం: మండలంలోని నెమలి గ్రామంలో వెంచేసి యున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో భక్తులు సమర్పించు తల నీలాలు ప్రోగు చేసుకొను హక్కు నకు టెండర్, బహిరంగ వేలం పాటలు దేవాదాయ ధర్మాదాయ శాఖ, గన్నవరం డివిజన్ వారి సమక్షంలో నిర్వహించారు. వచ్చే నెల 12 నుంచి 6 రోజులు జరగనున్న శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఫోటోలు, వీడియోలు తీయుటకు, వంట తయారు చేసి వితరణ గావించుటకు, టెంట్ సామాన్లు, షామియానాలు సప్లై చేయుటకు, సి. సి కెమెరాలు ఏర్పాటు చేయుటకు, లైటింగ్ అండ్ డెకరేషన్ ఏర్పాటు చేయుటకు వేలంపాట నిర్వహించగా, పాటదారులు ఎవరు రానందున పాటను వాయిదా వేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారిని నేల సంధ్య తెలియజేశారు.

చెత్త నుంచి సంపదపై అవగాహన

విశాలాంధ్ర-ఏ కొండూరు: మండలంలోని చీమలపాడు గ్రామంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా చెత్త నుండి సంపదను ఎలా తయారు చేయాలో డిపిఆర్సి జె.రమేష్ పంచాయతీ సిబ్బందికి వివరించారు. పురవీధుల్లో చెత్తను ఎప్పటికప్పుడు చెత్త సంపాద తయారీ కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రతి ఒక్కరు చెత్తను బయట పడవేయకుండా పంచాయతీ నుంచి వచ్చే ట్రాక్టర్లో వేయాలని అయన సూచించారు. పంచాయతీ కార్యదర్శి బి.గోపికృష్ణ సచివాలయ సిబ్బంది డ్వాక్రా వివోలు పాల్గొన్నారు

ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కూచిపూడి: ఈనెల 27న జరగనున్న కృష్ణా గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఓటు వేసే విధానంపై శనివారం సాయంత్రం మొవ్వలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సెంటర్లో మానవహారం నిర్వహించారు మీ. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ కే మస్తాన్ నిర్వహించగా అధికారులు డిప్యూటీ తాసిల్దారులు సిహెచ్ రఘురాం (రెగ్యులర్), పి జగన్మోహనావు (రిసర్వే), సీనియర్ అసిస్టెంట్ ఎల్ రామ మోహన్ రావు, ఆర్ ఐ ఏ విజయ్ దుర్గ, సిబ్బంది, వీఆర్ఏలు పాల్గొన్నారు. అలాగే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సందర్భంగా మూడవ శనివారం నిర్వహించే పరిశుభ్రత కార్యక్రమాన్ని కార్యాలయం ప్రాంగణంలో అధికారులు సిబ్బంది కలిసి నిర్వహించారు.

పోషకాహారంపై అవగాహన

విశాలాంధ్ర-జగ్గయ్యపేట రూరల్: ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు పఢాయిభి -పోషణభి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని సిడిపిఓ లక్ష్మీ భార్గవి, ఏ సిడిపిఓ నాగమణి సూపర్వైజర్ రజనీ జ్వాల అన్నారు. కార్యకర్తలకు నవచేతన - ఆదర్శల ప్రాముఖ్య తను వివరించారు. దీనిలో బిడ్డ శారీరక భాష మేధా సాంఘిక సృజనాత్మక అభివృద్ధి శిక్షణ ఇచ్చారు. రెండవ రోజు పోషణలో భాగంగా బిడ్డలు ఎస్ఏఎం ఎంఏఎం తీసుకోవలసిన జాగ్రత్తలు, బిడ్డలకు అందించవలసిన పోషకాహారంపై అవగాహన కల్పించారు. మూడవరోజు స్వర్ణాంధ్ర స్వచ్చాంధ్రపై అవగాహన కల్పించారు.

ఘంటసాల గళం తెలుగు జాతికి వరం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: ఘంటసాల గళం తెలుగు జాతికి వరమని శాస్త్రీయ సంగీతమే తన శ్వాసగా ఉపాసించి చలనచిత్ర నేపథ్య గాయకునిగా తన జీవన ప్రస్థానం ప్రారంభించి అఖండ కీర్తి నార్జించిన ఆయన గానం అజరామరమని ప్రముఖులన్నారు. ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, ఆదిలీలా ఫౌండేషన్, తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై ఘంటసాల 51 వ వర్ధంతి సందర్భంగా జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలను పరవశింప చేసింది. కోట వెంకటేశ్వరరెడ్డి పర్యవేక్షణలో చింతకాయల చిట్టిబాబు నిర్వహించారు. పర్యవేక్షణలో వి ఎస్ కామేశ్వరి, దుర్గా నాగమణి, మల్లీశ్వరి, సుహాసిని, శ్వాసన దేవిడ్ రాజు, దుర్గాప్రసాదరావు, మోహనకృష్ణ తదితరులు ఘంటసాల పాడిన పాటలను హృద్యంగా పాడి వినిపించారు.

విశాలాంధ్ర

సెయింట్ జాన్స్ విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసలు

విశాలాంధ్ర-బంటుమిల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నా రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా కృష్ణాజిల్లా రవాణా శాఖాధికారులు స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాలలో విద్యార్థులకు గత నెల 21న నిర్వహించిన క్విజ్ , వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు శనివారం మచిలీపట్టణం కలెక్టరేట్ వద్ద కలెక్టర్ డికె బాలాజీ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీలో పి.ప్రవల్లిక (9వ తరగతి) ప్రథమ స్థానం, కెప్రస్తుతి (9వ తరగతి) ద్వితీయ స్థానం .చిత్రలేఖన పోటీలో ఎ ఖతీజా (8వ తరగతి) ప్రథమ స్థానం, పి రుథిక (8వ తరగతి) ద్వితీయ స్థానం, క్విజ్ పోటీలో వై.కుసుమ శ్రీ (9వ తరగతి) ప్రథమ స్థానం, పి ప్రసన్న (9వ తరగతి) ద్వితీయ స్థానాలను సాధించడం ఆనందంగా ఉందని పాఠశాల డైరెక్టర్ సాబు జాన్, ప్రధానోపాధ్యాయురాలు జాన్సీ సాబు, ఉపాధ్యాయులు అన్నారు.

సామ్‌సంగ్ నుంచి ఏఐ ఫీచర్లతో బెస్పోక్ ఏఐ రిఫ్రిజిరేటర్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, 330 లీటర్, 350 లీటర్ సామర్థ్య శ్రేణిలో దాని తాజా బెస్పోక్ ఏఐ రిఫ్రిజిరేటర్ సిరీస్‌ను విడుదల చేసింది. ఈ కొత్త శ్రేణి ఏఐ ఎనర్జీ మోడ్, ఏఐ హోమ్ కేర్, స్మార్ట్ ఫార్వర్డ్ వంటి అధునాతన ఏఐ ఆధారిత లక్షణాలను సొగసైన డిజైన్లు, బహుముఖ నిల్వ ఎంపికలతో అందిస్తుంది. కొత్త బెస్పోక్ ఏఐ రిఫ్రిజిరేటర్లు స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్, మెరుగైన ఫ్రెష్‌నెస్ నిలుపుదల, యాక్టివ్ ఫ్రెష్ ఫిల్టర్‌ను అందిస్తాయి, ఇది 99.9 శాతం వరకు హానికరమైన బ్యాక్టీరియాను తొలగిస్తుంది. 20 సంవత్సరాల వారంటీతో, దాని మన్నికైన, శక్తి సమర్థవంతమైన డిజిటల్ ఇన్వర్టర్ కంప్రెసర్‌తో, ఈ సిరీస్ భారతదేశంలో ఆధునిక శీతలీకరణను పునర్నిర్వచించడానికి సిద్ధంగా ఉంది.

మార్మోగిన వీరమ్మ తిరునాళ్ళు

విశాలాంధ్ర-ఉయ్యూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఉయ్యూరు వీరమ్మ తిరునాళ్ళు శనివారం డప్పు వాయిద్యాలతో మారుమోగింది. మొక్కుబడులు తీర్చుకోవడంలో భాగంగా భక్తులు కుటుంబసమేతంగా డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా ఆలయానికి వచ్చి ముడుపులు చెల్లించుకున్నారు. తెల్లవారుఝాము నుంచి భక్తులు క్యూ లైన్‌లో బారులు తీరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్వాహకులు, నగర పంచాయితీ అధికారులు, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు మజ్జిగ, మంచినీరు, పులిహోర వంటి వాటిని అందించారు. మంగళవారం తిరునాళ్ళలో ప్రత్యేకంగా నిలిచే సిడిబండి ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

డీపీఆర్టీయూ సమావేశం

విశాలాంధ్ర-వత్సవాయి: మండలంలోని మక్కపేట స్థానిక మక్కపేట ఉన్నత పాఠశాల యందు వత్సవాయి డిపిఆర్టియు శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వత్సవాయి మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగినది నిర్వహించుకున్న ఎన్నికల్లో మండల అధ్యక్షులుగా రెమిడల నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా జక్కు రవీంద్ర నాథ్ మహిళా అధ్యక్షురాలుగా చిట్టి పోతుల కరుణ కోశాధికారిగాకె. శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

రహదారుల అభివృద్ధితో గుడివాడకు కొత్త హంగులు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గుడివాడ : త్వరలోనే గుడివాడలోని అన్ని రహదారులు ఇరువైపుల రోడ్డు నిర్మించి, డివైడర్లు, నూతన టెక్నలజీతో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. రాహదారుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ఎంపీ వల్లభనేని బాలశౌరిని ప్రతేకంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఏలూరు రోడ్డులోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నేషనల్ హైవే 216 పరిధిలో ఉన్న గుడివాడ ప్రధాన రహదారుల ఆధునీకరణకు వన్ టైం అప్రూవల్‌తో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఆదేశాలతో దుమ్ము, ధూళితో నిండి ఉండే గుడివాడ ప్రధాన రహదారుల రూపురేఖలు మారబోతున్నాయన్నారు. గుడివాడ పక్కనుండి 216 గ్రీన్ ఫీల్డ్ హైవే వెళ్లనుందన్నారు. మూడు వారాల్లో డిపిఆర్ సిద్ధం చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఆదేశాలు ఇచ్చారన్నారు. అతి త్వరలో టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి అవుతుందన్నారు. స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు సహకారం అందిస్తామని ఇప్పటికే స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అడ్డగోలు పార్కింగ్, ఇష్టారీతిన హాకర్స్ వ్యవహరించకుండా అధికారులతో కలిసి ప్లానింగ్ రూపొందిస్తామన్నారు.

వెటర్నరీ విద్యార్థులకు రూ.25వేలు స్టైఫండ్ ఇవ్వాలి

విశాలాంధ్ర-గన్నవరం: ప్రజలకు మంచి పోషకాలు అందిస్తున్నా పశువులు, మూగజీవులను రక్షించే పశు వైద్యులు శ్రమ వెల కట్టలేనిది అని వారికి వెంటనే ప్రభుత్వం రూ. 25వేలు స్టైఫండ్ మంజూరు చేయాలని జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి అన్నారు. కేసరపల్లి గ్రామ పరిధిలో ఉన్న వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, ఎన్టీఆర్ కాలేజి క్యాంపస్‌లో జరుగుతున్నా ధర్నాలో వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మూగజీవులకు అనేక సంబంధాలు ఉన్నాయన్నారు. పశువుల వలన పాలు, పెరుగు, నెయ్యి, కోళ్ళు, మేకలు, గొర్రెలు,మాంసాహారులకు మంచి ఉపయుక్తం అన్నారు. ఈ జంతువుల రక్షణకు వెటర్నరీ డాక్టర్లు ఎంతో శ్రమ పడ్తారన్నారు. కానీ వీరికి ఉపకార వేతనం కేవలం రూ. 7వేలు మాత్రమే ఇవ్వటం చాల అన్యాయంమని, ప్రజా ఆరోగ్య డాక్టర్లకు రూ.25వేలు పైన ఇస్తున్నారు. శ్రమలో వీరి పాత్ర ఏమి తక్కువ కాదు. వీరికి రు 25000 లు స్టైఫండ్ సముచితమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా. రవి తేజ, డా. సంపత్, డా.నరసింహారావు, ఎ పునీత, కె ధర్మతేజ తదితరులు నాయకత్వం వాహించారు.

కేబీఎన్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): వాసన్ ఐ కేర్ సహకారంతో కె.బి.ఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం శనివారం కళాశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 500 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ కి వాసన్ ఐ కేర్ వైద్యులు డాక్టర్ సిహెచ్. గోపీకృష్ణ, డాక్టర్ పఠాన్ ఖాషియా నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేయించుకున్న వారిలో 33 మందికి కేటరాక్ట్ శస్త్ర చికిత్స, 10 మందికి %శ్రీవతీఎస్ర్తణబఎ% సర్జరీ అవసరమైందని, వీరికి ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా పూర్తి ఉచితంగా శస్త్ర చికిత్స నిర్వహిస్తామని డాక్టర్ గోపీకృష్ణ చెప్పారు. తొలుత జరిగిన సభా కార్యక్రమంలో హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు పాల్గొని మాట్లాడుతూ నేత్ర పరిరక్షణ పట్ల విద్యార్థులు తప్పనిసరిగా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ చక్కటి వెలుతురులో చదవడం ద్వారా విద్యార్థులు కళ్ళ మీద భారం పడకుండా చూసుకోవాల న్నారు. ఎన్ఎస్ఎస్ కన్వీనర్ డాక్టర్ కప్పగంతు రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరావు, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ డి. పవన్ కుమార్, ఎం. శాంతి బాబు, గౌతమి దేవి, ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర-పెదన : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని డి. ఎల్. డి. ఓ. పద్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి నెల మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి పద్మ ప్రత్యేక అధికారినిగా మండల పరిధిలోని నందమూరు గ్రామానికి విచ్చేసి గ్రామంలో చేపెట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆమె పరిశీలించి తడి చెత్త పొడి చెత్త పై అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్ మాట్లాడుతూ వ్యాధులను అరికట్టడానికి, రూపొందించుటకు, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడానికి, మురికి నీరు పోవడానికి, సైడ్ కాలవలు శుభ్రపరిచి, రోడ్డుకి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి అంటువ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఇఓపిఆర్ డి బాలకృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి జానకి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాన సరస్వతికి వీణానాద వాద్య నీరాజనం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి ఆధ్వర్యంలో శనివారం కచ్ఛపీ అఖండ మహోత్సవం జరిగింది. దసరా నవరాత్రుల అమ్మవారి అవతారాలలో మూలా నక్షత్రం రోజున సరస్వతిమాతగా అమ్మవారిని అలంకరించి జ్ఞానప్రదాయనిగా అర్చించే ఆ మాత చేతిలో ఉండే వీణను కచ్ఛపి అని పిలుస్తారు. కచ్ఛపి పేరిట 9వ వార్షిక అఖండ మహోత్సవం భాగవతుల హైట్స్ లో ఉదయం 7:30 నుంచి రాత్రి 9:30 వరకు రాష్ట్ర రాష్ట్రేతర ప్రాంతాల నుంచి దాదాపు వందమంది వర్ధమానులు, ఔత్సాహికులు, కీర్తి గడిస్తున్న, కీర్తి గడించిన వైణిక విద్వాంసులు ఉత్సవంలో పాల్గొని వారి వారి వీణావాద్య ప్రతిభతో అమ్మవారికి స్వర నివేదనలందించారు. ఉత్సవాన్ని ప్రముఖ సంగీత విద్వాంసులు ముఖ్య అతిథు లుగా కె ఎస్ గోవిందరాజన్, సద్గురు చరణ్, సమితి కార్యదర్శి సివి రావు దంపతులు ఉత్సవాన్ని ప్రారంభించి భవిష్యత్తరానికి వీణ గొప్పదనాన్ని, వీణా వాయిద్యంలోని ప్రత్యేకతను తెలుపుతూ వేదికలు కూడా కల్పిస్తున్న సంస్థ నిర్వాహకులను ప్రశంసిస్తూ ప్రసంగించారు. అయ్యగారి సత్య ప్రసాద్, చిట్టా కార్తీక్, కొండా శశిధర్, శంకర సుజాత, సాత్విక, లలిత, శివప్రియ, లేహవర్ణ, రావుల మీరా, ఉదయలక్ష్మి, కళ్యాణి, రామలక్ష్మి, కనకదుర్గ ప్రసాద్, ఫణి శిరీష తదితరులు ఉదయం 9 నుంచి 10 గంటల వరకు పలువురు వాగ్గేయకారుల కీర్తనలను రసరమ్యంగా వాయించి శ్రోతల హృదయాలను సంగీతరస జగత్తులో విహరింప చేశారు. వీరికి మృదంగంతో సద్గురు చరణ్, బివిఎస్ ప్రసాద్, ఎన్ఎస్ కళ్యాణ్ రామన్, కుందుర్తి అరవింద్ తదితరులు రక్తిగా నిండుగా సహకరించారు.

గ్రంథాలయంలో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్'

విశాలాంధ్ర-గంపలగూడెం: మండలంలోని పెనుగొలను శాఖ గ్రంథాలయంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివా స్‌లో భాగంగా ముందుగా ప్రతిజ్ఞ చేశారు. గ్రంథాలయ ఆవరణం చుట్టూ శుభ్రం చేయించటం, గ్రంథాలయ గోడల పైన, పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించారు. గ్రంథాలయం లోపల, బయట ఇండోర్ ప్లాంట్స్, ఔట్ డోర్ ప్లాంట్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ఏ.వి.నరసింహారావు ,గ్రామ సెక్రటరీ ఆర్.వెంకటేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాల రాజు,గ్రామ మహిళా పోలీసు వరలక్ష్మి, గ్రంథాలయ నిర్వాహకురాలు జె.శ్రీలత, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పెదపారుపూడి: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన ర్యాలీ మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామ పురవీధులలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ సాగరిక ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సాగరిక మాట్లాడుతూ మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి పరిసరాలు పరిశుభ్రత తదితర అంశాలపై గ్రామ ప్రజలకు శ్లోకాలతో కూడిన అవగాహన ర్యాలీ నిర్వహించామని అన్నారు. రోడ్లపై చెత్త వేయరాదని, డ్రైనేజీలను చెత్తతో నింపరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ చంద్రశేఖర రావు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

18న కిసాన్ మేళ

విశాలాంధ్ర -ఘంటసాల: ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డా. జి.శివనారాయణ, పరిశోధన సహ సంచాలకులు డా. ఎన్ వి వి ఎస్ దుర్గ ప్రసాద్ మండల కేంద్రమైన ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం, కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా జరిపించుచున్న "కిసాన్ మేళ" ఈనెల 18న నిర్వహించినట్లు తెలిపారు. "కిసాన్ మేళా"కు సంబంధించిన కమిటీలను, పనులను సమీక్షించి ఘనంగా జరిపించుటకు సూచనలు సలహాలు కే.వీ.కే, ఏ. ఆర్. ఎస్. శాస్త్రవేత్తలకు తెలియచేశారు. తదుపరి స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా కేవికే ప్రాంగణం నందు స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. కేవీకే ఎ ఆర్ ఎస్ అధిపతులు డా. డి. సుధారాణి, డా. వి. సత్య ప్రియ లలిత పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-పెదపారుపూడి: మండలంలోని వానపా ముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అంగనవాడి కార్యకర్తల శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మండల సూపర్వైజర్లు ఎం శివ నాగమణి, జి అరుణ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక అన్నే నరసింహారావు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం మెడికల్ సూపరింటెండెంట్ డా॥ ఇందిరాదేవి అధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాని వైద్యులు, సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరెంటెంట్ ఇందిరాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నెలలో 3వ శనివారం స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో చెత్తను తొలగించడం జరిగిందన్నారు.

ఆలపాటికి ఘన విజయాన్ని అందించాలి

విశాలాంధ్ర - చల్లపల్లి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్(రాజా) కు ఘన విజయాన్ని అందించాల్సిందిగా చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి శనివారం ఓట్లు అభ్యర్థించారు. మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజాకు వేసి అఖండ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ తోట కనకదుర్గ, బావిశెట్టి కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు. చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప కుమార్, టీడీపీ నేతలు పరుచూరి కమలాకరరావు, ఎస్ఎంసి చైర్మన్ పేరం లక్ష్మి, గొరిపర్తి ప్రసాద్లు మంగళాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఉపాధ్యాయులను ఓట్లు అభ్యర్థించారు.

ఆరోగ్యాంధ్ర సాధనకు కృషిచేయాలి

విశాలాంధ్ర - చల్లపల్లి: ఆరోగ్యాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలనీ, విద్యార్థులు పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ఉండాలని జడ్పీ సీఈవో, మండల ప్రత్యేకాధికారి ఆర్.పి.ఆనందుమార్ పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ సందర్భంగా శనివారం చల్లపల్లిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు పారిశుధ్యం, తడి చెత్త, పొడి చెత్తల గురించి అవగాహన కల్పించారు. గ్రీన్ అంబాసిడర్లు రోజువారీ చెత్త సేకరణ, చెత్తను వేరుచేసే విధానంపై డెమో నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.వి.రమణ, ఈవోపీఆర్డీ రవిశంకర్, ఈవో పివి. మాధవేంద్రరావు, హెచ్ఎం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.మాజేరులో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో ఆనంద కుమార్, ఎంపీడీవో ఏవి.రమణ, ఈవో పిట్టి రాంబాబులు పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో నేత్రపరీక్షా శిబిరం

విశాలాంధ్ర - చల్లపల్లి: చల్లపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ మల్టీపర్పస్ సర్వీస్సెంటరులో శనివారం ఉచిత నేత్ర పరీక్షా శిబిరం జరిగింది. సజ్జా భారతి జ్ఞాపకార్థం భర్త సజ్జా ప్రసాద్ ఆర్థిక సహకారంతో జరిగిన శిబిరంలో డాక్టర్ వెంకట్రావ్ 40 మందిని పరీక్షించి ఏడుగురిని ఐఓఎల్ శస్త్రచికిత్సలకు ఎంపికచేశారు. లయన్స క్లబ్ జిల్లా అడిషనల్ కార్యదర్శి నర్రా సాయిబాబు, చల్లపల్లి క్లబ్ నేతలు కస్తూరి వెంకట వరప్రసాద్, ముమ్మనేని నాని, మోపిదేవి వెంకటేశ్వరరావు, ఏపి.చంద్రశేఖర రావులు శిబిరాన్ని పర్యవేక్షించారు. గూడూరు సాయి నేత్రాలయంలో ఆపరేషన్లు నిర్వహించనున్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రజల బాధ్యత

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పరిసరాల పరిశుభ్రత ప్రజల బాధ్యతని డివిజన్ స్పెషల్ ఆఫీసర్ కే.యేసుపాదం అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నెలలో ప్రతి మూడో శని వారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమం 6వ డివిజన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుపాదం మాట్లాడుతూ ఫిబ్రవరి నెలకు సంబంధించి ప్రధాన థీమ్ అయినటువంటి "సోర్స్ - రిసోర్స్" లో భాగంగా పరిసరాల పరిశుభ్రతలో ప్రజల యొక్క బాధ్యతను గుర్తించి ప్రతి ఇంటి నుంచి కలిపిన చెత్త కాకుండా తడి, పొడి, హానికర చెత్తగా విడివిడిగా చెత్తను విభజించి తడి చెత్తను గ్రీన్ కలర్ బిన్నులో పొడి చెత్తను బ్లూ కలర్ బిన్నులో అలాగే హానికరమైన చెత్తను రెడ్ కలర్ బిన్నులో వేసి పారిశుద్ధ్య కార్మికులకు ప్రతిరోజు అంజేయాలన్నారు. అలాగే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఏ విధంగా జరుగుతుందని వివరించారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ పూర్తి నివారణకు ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం అందరితో ప్రతిజ్ఞ నిర్వహించి విశాలాంధ్ర రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీవో మలిశెట్టి కొండ బాబు,శానిటరీ ఇన్స్పెక్టర్ పిల్లి రామకృష్ణ, సచివాలయాల సెక్రటరీలు, ఆర్పీలు, ఏఎన్ఎంలు స్థానికులు పాల్గొన్నారు.

కృష్ణా మిల్క్ యూనియన్‌పై ఆరోపణలు నిరాధారం

-సమితి ప్రయోజనాలకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు

-పాలకమండలి హెచ్చరిక

విశాలాంధ్ర-విజయవాడ: కృష్ణా మిల్క్ యూనియన్లో అక్రమాలు జరుగుతున్నాయని కవులూరు పాల సహకార సంఘం అధ్యక్షుడు తాడికొండ రమేష్‌బాబు చేసిన ఆరోపణలను పాలకమండలి తీవ్రంగా ఖండించింది. నిరాధారమైన ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకడబోమని పాలకమండలి సభ్యులు హెచ్చరించారు. శనివారం ఫ్యాక్టరీ అవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాలకమండలి సభ్యులు దాసరి వెంకట బాలవర్ధనరావు,వేమూరి సాయి వెంకటరమణ మాట్లాడుతూ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సంస్థ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సంస్థలో నూతన మార్పులు తీసుకువచ్చి దేశంలోనే ప్రప్రథమైన పాలసేకరణ సంస్థగా ఎదగటానికి కారణమయ్యారని అన్నారు.. నిరంతరం శ్రమిస్తున్న చైర్మన్‌పై పాలకమండలిపై స్వప్రయోజనాలు కోసం ఆరోపణలు చేయడం తగదన్నారు.యూనియన్‌పై గతంలో ఇలాంటి ఆరోపణలు చేసి వాట్సప్ సందేశాలు పంపించడంతో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పలుసార్లు నోటీసులు పంపించిన రమేష్‌బాబు స్పందించలేదన్నారు.సమితి నిర్వహణ పట్ల ఎటువంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. సమితి యొక్క దీర్ఘకాలిక ప్రయోజనాలకు భంగం కలిగిస్తే సహించబోమన్నారు. సమితి పురోగతిలో భాగంగా అనేక సంస్కరణలు తీసుకోవాచ్చమని వివరించారు. పాడి రైతులు సౌలభ్యం కోసం నాలుగు నెలలకు ఒకసారి బోనస్ ఇవ్వటం జరుగుతోందని తెలిపారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా సమర్థవంతంగా దేశంలో అత్యధిక పాల సేకరణ, ధర క్రమం తప్పకుండా బోనస్ చెల్లిస్తున్నామని గతంతో పోలిస్తే ప్రతి లీటర్‌కు రూ15 నుండి 18 వరకు ఎక్కువ చెల్లిస్తున్నామని , సేకరించిన ప్రతి లీటరుకు రూ2 పైగా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నామని వివరించారు. విజయ బ్రాండ్‌ను రాష్ట్ర వ్యాప్తంగా పలు సంస్థలు వినియోగించి సంస్థ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతిస్తున్నాయని వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ లో వ్యక్తిగత లావాదేవీలు కాకుండా ప్రతి లావాదేవీలు టెండర్ల ప్రక్రియతో నిర్వహించడజరుగుతోందని తెలిపారు. నాణ్యమైన పశు దాణాని సబ్సిడీపై పాడి రైతులకు అందిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు అర్జా వెంకట నగేష్, పల్లగాని కొండలరావు, బొట్టు రామచంద్రరావు, నెలకుదిటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అంగవైకల్య పిల్లలను భవిత కేంద్రలో చేర్పించాలి

విశాలాంధ్ర -పమిడిముక్కల: అంగవైకల్యం ఉన్న పిల్లలను సమీప భవిత కేంద్రలో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.ఉషా అన్నారు.శనివారం తాడంకి ఉన్నత పాఠశాల లో మూడు రోజుల గా అంగన్వాడీ టీచర్లు కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్ హెచ్ పి ప్రణవి మాట్లాడుతూ 0–6 సంవత్సరాల పిల్లలకు పోషకాహార లోపం నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు.అంగవైకల్యం లో 21 రకాల ను వివరించారు.గత మూడు రోజులు గా జరుగుతున్న శిక్షణా తరగతులు ముగిశాయి.ఈ కార్యక్రమంలో టి.అనిత కె.రూపశ్రీ , శిక్షకులు పాల్గొన్నారు.

దుర్గగుడి లడ్డూలో వెంట్రుకలు

విశాలాంధ్ర - విజయవాడ క్రైం: పవిత్రంగా భావించే అమ్మవారి లడ్డూలో వెంట్రుకలు ఉంటాయంటే ఊహించుకోగలమా? కానీ ఇది నిజం! విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో పంపిణీ చేసే పవిత్రమైన లడ్డూలో వెంట్రుకలు ఉన్నట్లు గుర్తించిన భక్తులు అవాక్కయ్యారు. లడ్డూల తయారీలో దుర్గగుడి అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిలువటద్దం. దుర్గగుడి లడ్డూల విషయంలో నాణ్యతలోపంపై ఎప్పటికప్పుడు విమర్శలు వస్తున్నప్పటికీ, అధికారుల తీరు మారటం లేదు. ఆ దిశగా వారి చర్యలు ఉండటం లేదు. తాజాగా లడ్డూలో ఏకంగా వెంట్రుకలు ఉండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఈ ఉదంతం వివాదాస్పదంగా మారింది. దీనిపై సమాధానం ఇవ్వడానికి దేవస్థానం అధికారులు నిరాకరించారు.

ఆలపాటిని గెలిపిద్దాం

విశాలాంధ్ర- కంచికచర్ల : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని అత్యధిక మెజార్టీ గెలిపిద్దామని టిడిపి సీనియర్ నాయకులు క్లస్టర్ ఇన్చార్జులుగుత్త రత్నం,తాడవనేని లక్ష్మణరావు, టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు గుత్త ఓంకార్లు అధ్యాపకులకు పిలుపునిచ్చారు.పట్టణపరిధిలోని మొగులూరు,కంచికచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సందర్శించి అధ్యాపకులకు తమ ఓటును మొదటి ప్రాధాన్యత గల ఓటును ఆలపాటి రాజేంద్ర ప్రసాదుకు వేయాలని సూచించడం జరిగినది. మనందరం ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ని గెలిపించుకుంటే విద్యా రంగానిక్కి మరింత పటిష్టతకు దోహదపడతారన్నారు.అందుకు మొదటి ప్రాధాన్యత గల గుర్తుకు ఓటు వేసి ఆల పాటిని అఖండ మెజార్టీతో గెలిపిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జులు తోట నాగ మల్లికార్జునరావు, వాసు బర్రె, ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు లయన్స్ సేవా భవనం నందు శనివారం లయన్ కొల్లి రాజేష్ ఆర్థిక వితరణతో ఉచిత నేత్ర వైద్య శిబిరము ఏర్పాటు చెయ్యడం జరిగినదని గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. ఈ నేత్ర వైద్య శిబిరంలో 20 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 13 మందికి శుక్లముల ఆపరేషన్ చేయవలసిన అవసరం ఏర్పడినది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జంగం మోహనరావు, సూరపనేని పరంధామయ్య పాల్గొన్నారు.

విశిష్ట సంఖ్య నమోదు చేయించాలి

విశాలాంధ్ర-కంచిక చర్ల: పరిటాల గ్రామం లో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి డి ఎం ఫ్ విజయ కుమారి ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య నమోదు చేయటం తప్పనిసరి అని ఆ నమోదు ప్రక్రియ ప్రతీ రైతు సేవా కేంద్రంలో జరుగుతుంది అని రైతుల కు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి డి మ్ ఫ్ విజయ కుమారి,నందిగామ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ ఐ కె శ్రీనివాస్, మండల వ్యవసాయ ఆధికరి కె. విజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు దుర్గ చంద్రశేఖర్ , రఘు పాల్గొన్నారు.

'స్వచ్ఛ మచిలీపట్నం ఛాంపియన్స్'కు కలెక్టర్ అభినందన

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఈ వారం ఇతివృత్తమైన సోర్స్-రిసోర్స్ లో విన్నూత్న కార్యక్రమాలను నిర్వహించారు. మచిలీపట్నం గొడుగుపేటకు చెందిన సౌభాగ్యవతి, రైల్వేస్టేషన్ సమీపంలోని మల్కాపట్నం కు చెందిన నందిని లను స్వచ్ఛ మచిలీపట్నం ఛాంపియన్స్ అవార్డుతో జిల్లా కలెక్టర్ సత్కరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెత్త నుండి సంపద తయారీ ని ఇతి వృత్తంగా గత 20 సంవత్సరాలుగా ఇంటిలోని చెత్తను కంపోస్ట్ ఎరువుగా మార్చి పండ్ల, కూరగాయల, పూల మొక్కలను పెంచుతూ పర్యావరణ పరిరక్షణకు సహకారం అందిస్తున్నారన్నారు. మన చెత్త-మన ఎరువు-మన మొక్క-మన బాధ్యత నినాదంతో ఇంటిలోని తడిచెత్తను మట్టితో కప్పి రెండు నుండి మూడు నెలలు అనంతరం కంపోస్ట్ ఎరువుగా మారిన ఆ మట్టిని మొక్కల పెంపకానికి వినియోగించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. నగరపాలక సంస్థకు ఎటువంటి చెత్తను ఇవ్వకుండా ఇంటిలో వాడిన చెత్తతో సంపద తయారీ కేంద్రంగా తమ ఇంటినే మలచుకొని ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛాంధ్ర, హరితాంధ్ర, ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా పాటు పడాలని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ అన్నారు. ఆర్డీఓ కే. స్వాతి, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ సిహెచ్‌వివిఎస్. బాపిరాజు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, భవానీపురం, హౌసింగ్ బోర్డు కాలని, ఫేజ్-II, ఫ్లాట్ నెం.107, కాపురస్తులు శ్రీ కందుల వెంకటేశ్వర్లు, తండ్రి: వెంకట రెడ్డి గారికి సంబంధించిన ఫ్లాట్ నెం.107, భవానీపురంకు చెందిన R.S.D దస్తావేజు నెం.5110/2018 తేది:2-5-2018, హౌసింగ్ బోర్డు నుండి SBI, భవానీపురం కు పోస్టు ద్వారా పంపిన దస్తావేజులు పోయినవి. కావున సదరు దస్తావేజులు ఎవ్వరికైన దొరికిన యెడల ఈ క్రింది వారికి తెలియజేయ ప్రార్థన.

అథరైజ్డ్ ఆఫీసర్

భారతీయ స్టేట్ బ్యాంక్, వియంసి బ్రాంచి

ఎస్సీ గృహాలు నిర్ధాక్షిణ్యంగా తొలగింపు

విశాలాంధ్ర టౌన్-మచిలీపట్నం : పేదలపై కూటమి నాయకులు అక్కసు..... మచిలీపట్నం నగరంలోని బలరాముని పేట రాజీవ్ నగర్ లోని పాలకుర్తి లేఔట్ సమీపంలో 30 సంవత్సరాలుగా జీవిస్తున్న ఎస్సీల గృహాలను నిర్ధాక్షిణ్యంగా తొలగించిన నగరపాలక సంస్థ అధికారులు బారీ బందోబస్తు నడుమ కూల్చివేతలు నిర్వహించారు. బాధితులకు అండగా నిలిచి అడ్డుకున్న మాజీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ లంక సూరిబాబు, వైఎస్ఆర్ సిపి నాయకులు చీలి చక్రపాణి బాధితులకు అండగా నిలిచారు. మున్సిపల్ అధికారులు రెండు గృహాలను జెసిబి తో ద్వంసం చేసిన అధికారులు నగరంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ రెడ్ బుక్ ఆరాచకాలు అని వారు వాపోయారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన ఆస్తి, డ్రెయినేజీ, ఖాళీ స్థలం, నీటి పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని మూడు సర్కిల్ కార్యాలయాల్లోని అన్ని క్యాష్ కౌంటర్లులో ఆదివారం, అన్ని శలవు దినాల్లో కూడా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎదావిదిగా పని చేస్తాయని తెలిపారు. ఈ అవకాశాన్ని పన్ను చెల్లింపు దారులు వినియోగంచుకుని సకాలంలో చెల్లించాలని, ఆలా చెల్లించని పన్నుదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

రెండోరోజుకు ఆర్టీసీ కార్మికుల దీక్ష

విశాలాంధ్ర-ఉయ్యూరు: డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు శనివారం రెండో రోజు కూడా కొనసాగాయి. డిపో నందుకేంద్ర కార్యాలయం వారిచే జారీ చేయబడిన సర్క్యులర్‌కు వ్యతిరేకంగా జరుపబడిన చార్ట్ కౌన్సిలింగ్ ను రద్దు పరచాలని 60 మంది కండక్టర్లు, డ్రైవర్లు యొక్క రిప్రెజెంటేషన్ పరిగణలోకి తీసుకోవాలని, మరల నిబంధనలను అనుసరించి కౌన్సిలింగ్ జరపాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాసరావు, జిల్లా వర్కింగ్ డిపో కమిటీ సెక్రటరీ పీఎం. కృష్ణ, ప్రెసిడెంట్ కేఎస్. రావు మరియు నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సహకారంతోనే స్వచ్ఛత

విశాలాంధ్ర-కోడూరు: ప్రజల సహకారంతోనే మండలంలో స్వచ్ఛత సాధ్యమవుతుందని తహసీల్దార్ శ్రీను నాయక్ అన్నారు. శనివారం కోడూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా తమ యొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తున్నామని,
ఇందులో ప్రజల భాగస్వామ్యం ముఖ్యమైనదని వివరించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ చేశారు. కోడూరు మండలంలోని రేషన్ షాపులు, పెట్రోల్ బంక్‌లు, ఎల్పీజీ గ్యాస్ సరఫరా కేంద్రం వద్ద స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజల నాణ్యమైన జీవనానికి స్వచ్ఛతే మార్గమని ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ పిలుపునిచ్చారు. నెలలో 3వ శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ సందర్భంగా జిల్లాలోని ఇబ్రహీపట్నం మండలం గుంటుపల్లిలో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంకుడు గుంతలను పరిశీలించటం తోపాటు ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రం ద్వారా ఉత్పత్తి చేసిన కంపోస్టు ఎరువు విక్రయ కేంద్రాన్ని పరిశీలించి కలెక్టర్ మాట్లాడుతూ గతనెలలో స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ సంర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని, ఈనెలలో కూడా నిర్వహించే సోర్స్‌ఈ రీసోర్స్ ఇతివృత్తంతో ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూ స్వచ్ఛతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోర్స్ వద్దే చెత్తను వేరు చేయటం, దాన్ని సక్ర మంగా వినియోగించుకోవటం, చెత్త నుంచి సంపద సృష్టించటంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.
భూగర్భ జలాల వృద్ధితో పాటు స్వచ్ఛతకూ దోహదం చేసే ఇంకుడు గుంతలను ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని, గ్రామ పంచాయితీలో పేరు నమోదు చేసుకుంటే రూ.6వేలు మంజూరుతో నరేగా ద్వారా గుంతల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

స్వచ్ఛ జిల్లాగా తయారు చేద్దాం: కలెక్టర్

విశాలాంధ్ర - గూడూరు : తడి పొడి చెత్తలను వేరుచేయటంపై అవగాహన కల్పించుకొని, పరిశుభ్రమైన స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిది ద్దడంలో సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గూడూరు మండల కేంద్రం లో సోర్స్- రిసోర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు తడి, పొడి, హానికరమైన చెత్తలను వేరు చేసే విధానాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో ప్రజలు గృహాలలో రోజూ వాడే వస్తువులలో పనికిరాని చెత్త తీసివేసినపుడు తడి, పొడి, చెత్తలను వేరు చేసి సంబంధిత డస్ట్ బిన్ లలో వేసి శానిటరీ సిబ్బందికి అందజేయాలని కోరారు. అధికారులతో పాటు ప్రజలు శానిటేషన్ వైపు ఒక అడుగు ముందుకు వేస్తే పరిశుభ్రమైన జిల్లాగా తయారు చేసుకోవచ్చని అన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఓపి, అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

విజయ డైరీలో అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలి: రమేష్‌బాబు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : విజయ డైరీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని పాడి రైతు తాడికొండ రమేష్ బాబు డిమాండ్ చేశారు. డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు,యండి అనిల్ కుమార్ పాడి రైతులను మోసం చేస్తున్నారని,సరైన నాణ్యత ప్రమాణాలు లేని ఉత్పత్తులను తయారు చేసి,ఆనేక అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు గుప్పించారు శనివారం గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో పాడి రైతులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా విజయ డెయిరీకి పాలు పోస్తున్నామని, డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎండి అనిల్ కుమార్ పాడి రైతులను మోసం చేస్తున్నారని అరోపించారు. తమకు ఇతర కంపెనీ ల కన్నా ఎక్కువ ఇస్తున్నాం అని చెబుతున్నా చైర్మన్ బహిరంగంగా రేటు ఎంత పెంచారో చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. రూ. 85 దాకా రేట్ ఇస్తున్నామని చెబుతున్నారు రైతులకు ఇచ్చే బోనస్ 10 పైసలకు పడిపోయింది వాస్తవం కాదా అని నిలదీశారు. టర్నోవర్ పెరిగినప్పుడు రైతులకు పది పైసలు ఎందుకు ఇస్తున్నారని, బోనస్ లు పెంచామని చెబుతున్న చైర్మన్ అమ్మవారి ఆలయంలో ప్రమాణం చేసి చెప్పగలరా అంటూ సవాల్ విసిరారు.
ఆవుల కొనుగోలులో కూడా అక్రమాలకు పాల్పడ్డారని,విజయ డెయిరీ రైతుల సంస్థ ,సంస్థకు ఒక బైలా ఉంది దాని ప్రకారమే సంస్థ నడుస్తుందా అని అడిగారు. నాణ్యత ప్రమాణాలు లేకుండా బయటికి వచ్చే ఉత్పత్తుల వల్ల ఏదైనా ప్రాణ నష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నూజివీడు ఆగిరిపల్లి చెక్కవరం గన్నవరం ప్రాంతాలకు చెందిన రైతులు కొడాలి రామకృష్ణ, దేవరపల్లి సురేష్, పమిడిపాటి రవి,కాట్రు నాని, ఈడుపుగంటి బాబురావు, కోట రామ్మోహన్, వేమన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో స్నేహభావంతో మెలగాలి: డీఎస్పీ

విశాలాంధ్ర - గుడివాడ : ప్రజలకు పోలీసు అధికారి, సిబ్బంది వారికి జావాబు దారిగా ఉంటు, పోలీసులు ప్రజలతో స్నేహభవంతో ఉండాలని గుడివాడ సబ్ డివిజన్ పోలీసు అధికారి దీరజ్ అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక ట్రాఫిక్ పోలీసు స్టేషన్ డియస్పి దీరజ్ తనీఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్‌కు సంబందించి ఎస్.ఐ ప్రసాదరావు చర్చించి, కొన్ని చూచనలు చేశారు. అనతరం అయన విలేకర్లుతో మాట్లాడుతూ ప్రజలకు మేరుగైన సేవాలను అందించేందుకు ఎప్పుడు అందుబాటులో ఉంటమన్నారు. లారీలు రోడ్డు నిలపకుండా ఉండలని ప్రతేకంగా లారీలు పట్టణంలో ఇష్టాను సారంగా రాకుడందన్నారు. లారీలకు కేటాయించిన సమయంలోనే లోడింగ్, అన్ లోడింగ్ చేయాలన్నారు. లారీలు వారికి కేటాయించి లారీ స్టాండులోనే లారీ నిలుపుదల చేయాలన్నారు. అటో కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి కొన్ని చూచనలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి వాహన దారుడు తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, కారును ఉపయోగించే వారు సీటు బెల్ట్‌ను పెట్టుకోవలన్నారు. ప్రతి వాహనదారుడు నిబంధలను పాటించాలన్నారు. వేగం కంటే ప్రాణం మిన్న అనే విధంగా వాహనాలు నడప లన్నారు. యువత గంజాయికి బాని సలు అయి ఎంతో మంది అసువులు బాయటం జరిగిందని గుర్తు పెట్టుకోవ ల టన్నారు. పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ సిగిరెట్లు కల్చకుండ ఉండేలా సిబ్బందితో అవగాహన చేయించడం జరుగుతుందన్నారు. పోలీసులతో ప్రతి ఒక్కరు స్నేహభావతో ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐలు భాగ్యవతి, రత్నరాజు, శంకరావు సిబ్బంది, పాల్గొన్నారు.

క్యాలెండరు ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అవనిగడ్డ: ముస్లిం స్వాతంత్ర సమరయోధులు చిరస్మరణీయులని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం ఉదయం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి 2025 క్యాలెండరును సమితి నియోజకవర్గ నాయకులు ఎమ్మెల్యే చేతులమీదుగా ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ముస్లిం స్వాతంత్ర సమర యోధులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రభావవంతమైన పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో ఘంటసాల జామియా మస్జీద్ కమిటి అధ్యక్షులు షేక్ బాషా, జామియా మస్జీద్ ఇమామ్ అబ్దుల్ గఫ్ఫార్, వైస్ ప్రెసిడెంట్ మెహబూబ్ సుభాని, షేక్ నాగుల్ మీరా, షేక్ ఫిరోజ్, తురకపాలెం మస్జీద్ ఇమామ్ షేక్ సత్తార్, షేక్ సిద్ధిక్, షేక్ మస్తాన్, సయ్యద్ రెహ్మాన్ జానీ పాల్గొన్నారు.

స్వచ్ఛ దివస్‌లో భాగస్వాములవ్వాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ దివస్‌లో భాగస్వాములు కావాలని ఎంపిడిఓ డి.వెంకటేశ్వర రావు అన్నారు. శనివారం కపిలేశ్వరపురంలో తడి-పొడి చెత్త వేరుచేసి సంపద కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ దివస్ పాటించాలని గ్రామాలా తో పాటు మన ఆరోగ్యాన్నీ కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం అడ్డుకున్నందుకు కేసులు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నందుకు తనపై తప్పుడు కేసులు పెట్టి దుష్ప్రచారం చేశారని కోరాడ శేషుబాబు అరోపించారు. శనివారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను వన్ టౌన్ బ్రాహ్మణ వీధిలోని సింహాద్రి రోడ్డులో గత 48 ఏళ్లుగా నివాసం ఉంటూ కేబుల్ ఆపరేటర్ గా జీవనం కొనసాగిస్తున్నా అని తెలిపారు. అయితే తన ఇంటి వద్ద 6 అడగులు ఉన్న నడకదారిలో 3 అడుగుల రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేస్తున్నారని దాంతో తాను అడ్డుకోవడంతో ఆ ఇంటి యజమాని తన మీద కక్షగట్టి కొందరి చేత తనను బెదిరించారన్నారు. వారి బ్లాక్ మెయిల్‌కి లొంగకుండా కబ్జానిర్మానాన్ని తొలగించాలని మునిసిపల్ కమిషనర్,తాహసిల్దార్ లకు ఫిర్యాదు చేయడంతో వారు కుట్ర చేసి కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో తనపై తన భార్యపై తప్పుడు కేసు పెట్టించారని అరోపించారు. అంతేకాకుండా పలు రకాలుగా తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దుష్ప్రచారం చేసిన వాళ్ల మీద ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం తరఫున, కేబుల్ ఆపరేటర్ల సంఘంతో కలిసి నగర పోలీస్ కమిషనర్,డిజిపిని కలిసి ఫిర్యాదు చేయబోతున్నా అలాగే తన పరువుకు భంగం కలిగించిన వారిపై లీగల్‌గా చర్యలు తీసుకుంటా అన్నారు.

కుంభమేళకు ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-అవనిగడ్డ: అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుండి కుంభమేళాకు రెండు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రము అవనిగడ్డ డిపో నుండి రెండు ప్రత్యేక సర్వీసులను ప్రయోగరాజు కుంభమేళా పుణ్యక్షేత్రాలు దర్శిస్తూ వెళ్లే విధముగా రెండు సర్వీసులు బయలుదేరాయి సర్వీసులు బయలుదేరుతున్న సందర్భంగా భక్తుల కోరిక మేరకు విశ్వహిందూ పరిషత్ సభ్యులు భారీగా తరలివచ్చి వారికి వీడ్కోలు పలికి మార్గం మద్యం లో ఉన్న పుణ్యక్షేత్రాలను వివరించారు.